వరంగల్ ప్రభాత వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

బుధవారం 03, ఆగష్టు 2022 | 16 పేజీలు




## ఏసీబీ వలలో చిక్కిన ఎంపీడీవో కుమారస్వామి

-రూ.1.40లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వైనం

- రాత్రంతా ఎంపీడీవో ఇంట్లో సోదాలు నిర్వహించిన అధికారులు





2వ పేజీలో...

# టీఆర్ఎస్‌కు.. భారీ షాక్



### మంత్రి ఎర్రబెల్లి సోదరుడు త్వరలో బిజెపిలో చేరిక
### నేడు అనుచరులతో ప్రదీప్‌రావు సమావేశం
### వరంగల్ తూర్పులో వేడెక్కుతున్న రాజకీయాలు

**ప్రభాతవార్త, పోచమ్మమైదానం :** గ్రేటర్ వరంగల్ జిల్లాలో టీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగలనుంది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బిజేపీలో చేరుతున్నారనే సంకేతాలు గత కొన్ని నెలలుగా జిల్లాలో రాజకీయ వర్గాలలో చర్చగా మారాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో బిజేపీ అగ్రనాయకులతో సంప్రదింపులు జరిపి వారి దగ్గర నుండి స్పష్టమైన హామీ తీసుకున్న అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బీజేపీలో దాదాపుగా చేరడం ఖాయమైందని విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు ఆయన చేరికపై తుది నిర్ణయం గురించి బుధవారం ఆయన అనుచరులు, ముఖ్య నాయకులతో వరంగల్ తూర్పులోని ఆయన నివాసంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అలాగే ఈనెల 7వ తేదీన ప్రదీప్‌రావు టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి అనంతరం ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమక్షంలో కమలం కండువా కప్పుకోనున్నట్లు సమాచారం.



2 లో..

# మల్లారెడ్డి హత్యతో.. ఉలిక్కి పడ్డ ములుగు

**ములుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ములుగు జిల్లా పందికుంట సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన న్యాయవాది హత్యతో ములుగు జిల్లా ఉలిక్కిపడింది. గతంలో ఎన్నడూ లేని రీతిలో ఓ న్యాయవాదిని హత్య చేయడాన్ని ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. మల్లారెడ్డి హత్యకు పాల్పడింది సుఫారీ గ్యాంగా లేక స్థానికంగా దుండగులా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

2వ పేజీలో...

హత్య చేసింది సుఫారీ గ్యాంగా ?

ఫ్యాక్షన్ హత్యను తలపించిన వైనం

కోర్టు విధులకు హాజరుకాని న్యాయవాదులు



# కన్న కూతురిని చంపిన తల్లి

2 లో..

*కేసముద్రం, ఆగస్టు 02, ప్రభాతవార్త:* అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నదనే నెపంతో కన్న కూతురిని హత్య చేసిన సంఘటన మండలంలోని నర్సింహుల గూడెంలో చోటుచేసుకుంది. మహబూబాబాద్ రూరల్ సిఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన కూనం శిరీషకు గత ఏడు సంవత్సరాల క్రితం వివాహం కాగా ఆడపిల్ల అనూశ్రీ పుట్టిన తర్వాత తన సొంత అన్న కూనం కుమారస్వామితో అక్రమ సంబంధం పెట్టుకుంది. వీరు ఇద్దరు కలిసి 8నెలల పాప అనూశ్రీని తీసుకొని ఆలేరు, భువనగిరి ఏరియాకి పారిపోయి పౌల్ట్రీ ఫామ్‌లో కూలిగా పనిచేస్తూ ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చారు. వారితో పాటు



తీసుకువెళ్లిన అనూశ్రీ పెరిగి పెద్దదై ఆరేండ్ల వయస్సుకు వచ్చింది. ఆ పాప అప్పుడప్పుడు అనారోగ్యంతో ఉండగా ఆసుపత్రిలో చూపించే స్థోమత లేక ఎలాగైనా చంపాలనే నేపథ్యంతో అనూశ్రీని పౌల్ట్రీ ఫాంలో గొంతు నులిమి



# ఓటు హక్కును బాధ్యతతో నమోదు చేయించాలి

జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య

16వ పేజీలో...



16వ పేజీలో...

# జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

# టీఆర్ఎస్‌కు భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి..)

### ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ వర్సెస్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు....

ఇప్పటికే వరంగల్ తూర్పులో టీఆర్ఎస్‌లో రెండు వర్గాల పోరు జరుగుతున్న వేళ వరంగల్ తూర్పు టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపల్లి నరేందర్‌కు అదే పార్టీలో ఉన్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు వర్గీయులకు మధ్య చాలా రోజులుగా ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోందని కొద్ది రోజుల క్రితం ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చింపేశారని ఆ ఫ్లెక్సీల చించివేత వెనుక ఎమ్మెల్యే నరేందర్ డైరెక్షన్ ఉందని ప్రదీప్‌రావు వర్గాలు బలంగా నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రదీప్‌రావు కూడా వరంగల్ తూర్పు టెఇక్కెట్ ఆశించటంతో రాజకీయ పోరు వాడి వేడిగా మారి రోజులు గడిచిన కొద్దీ తూర్పులో రాజకీయం వేడెక్కుతున్నదనంలో ఎటువంటి సందేహం లేదు. ముఖ్యంగా టీఆర్ఎస్ అధిష్టానం తూర్పు సిట్టింగ్ ఎమ్మెల్యే నరేందర్‌కే మళ్లీ అవకాశం ఇచ్చేలా కనిపించటంతో బిజెపీ ఆఫర్ ఆయన స్వీకరిస్తున్నట్లుగా రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. వాస్తవానికి ప్రదీప్‌రావు బిజేపీలో చేరుతున్నట్లుగా గత 15 రోజులుగా ముఖ్య రాజకీయవేత్తల మధ్య గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈనెల 7వ తేదీన స్పష్టమైన ప్రకటన రానుందని ఆయనకు అత్యంత సన్నిహితులైన వారు అందించిన సమాచారం.

### ప్రదీప్‌రావుకు టిఆర్ఎస్ పార్టీలో గుర్తింపు కరవు...

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే టిక్కెట్ అవకాశం కోసం ఆశించి రెండు పర్యాయాలు బంగపాటు జరగటంతో పాటు మూడోసారి కూడా అవకాశం దక్కదనే ఆలోచనతో ప్రదీప్‌రావు టీఆర్ఎస్ పార్టీ వీడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. 2009 ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుంచి సినీ నటుడు చిరంజీవి స్థాపించిన పార్టీ అయిన పీఆర్పీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయన అతి తక్కువ ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలతో టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రదీప్‌రావు 2014లో ఆ పార్టీ నుంచి టిక్కెట్ ఆశించినప్పటికీ అప్పటికే ఆ టిక్కెట్టు కొండా సురేఖకు దక్కడంతో నామినేషన్ వేసిన ఆయన కేసీఆర్ సూచనతో విత్‌డ్రా చేసుకున్నారు. 2018 ఎన్నికల్లో కూడా నామినేషన్ వేసి అధిష్టానం సూచనలతో మళ్లీ నామినేషన్ వేసిన ఆయన కేసీఆర్ సూచనతో విత్‌డ్రా చేసుకున్నారు. 2018 ఎన్నికల్లో కూడా నామినేషన్ వేసి అధిష్టానం సూచనలతో మళ్లీ నామినేషన్ విత్‌డ్రా చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. అంతేకాకుండా తనకు కాకుండా తూర్పు టిక్కెట్ ఎమ్మెల్యే నరేంద్రకు, ఎమ్మెల్సీ సారయ్య, ప్రస్తుత ఎంపీ అయిన వద్దిరాజు రవిచంద్రకు గానీ టిక్కెట్టు ఇచ్చే అవకాశం లేకపోలేదని ఆయన బిజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

### ప్రదీప్‌రావు చేరికతో తూర్పులో బిజేపీ బలపడినట్లేనా...

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తనకంటూ స్పష్టమైన ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకున్న ప్రదీప్‌రావు బిజేపీలో చేరడంతో బిజేపీ పార్టీ బలపడుతుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. జిల్లాలో ఇప్పటికే బిజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు గంటా రవికుమార్ తూర్పులో పర్యటిస్తూ బిజేపీని బలపరచడానికి ప్రయత్నాలు చేస్తున్న వేళ ప్రదీప్‌రావు చేరికతో ఆ పార్టీకి మరింత బలాన్ని పెంచుతుందని తూర్పులో గెలుపుకు ఆ పార్టీ మంరింత ఓటర్లకు దగ్గరవుతుందనేది విశ్లేషకుల అంచనా. అయితే పార్టీ నుంచి టిక్కెట్‌ఉ ఆశిస్తున్న మరో ఇద్దరితో పాటు తాజాగా ప్రదీప్‌రావు ఆ జాబితాలో చేరిపోనున్నారు. ఈ పరిణామాల మధ్య తూర్పులో రాజకీయం వేడెక్కి మరో హుజూరాబాద్‌లా మారనుందా వేచి చూడాల్సిందే.

# మల్లారెడ్డి హత్యతో ఉలిక్కి పడ్డ ములుగు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ హత్యను చూస్తే రాయలసీమ ఫాక్షన్ రాజకీయ హత్యను తలపిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. న్యాయవాద వృత్తితో పాటు మల్లంపల్లిలో మైనింగ్ నడిపించే ఆయనను భూ కబ్జా బాధితులు హత్య చేశారా లేక ఎవరన్నా గిట్టని వారు హత్య చేశారా అనేది చర్చనీయాంశంగా మారింది. ములుగు లో పని ముగించుకొని హన్మకొండ వెళ్తున్న క్రమంలో ఆయన ఇనో ్నవా వాహనాన్ని దుండగులు ఫాలో అవుతూ పందికుంట సమీపంలో ఎవరు లేని చోట బ్రిజ్జ వాహనంలో వచ్చి మల్లారెడ్డి వాహనాన్ని ఢీకొట్టి అతనితో వాదనలకు దిగి కత్తులతో వేటాడి చంపడం చూస్తే ఆయనంటే గిట్టని వారు ఎవరన్నా ప్రొఫెషనల్ కిల్లర్స్ ద్వారా హత్య చేయించి ఉంటారా అనే అనుమానం వస్తుంది. మల్లంపల్లి గ్రామంలో మైనింగ్ తో పాటు పెట్రోల్ బంక్ ఉన్న న్యాయవాది మల్లారెడ్డికి ఈ ప్రాంతంలోని పలువురితో వివాదాలు ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో మైనింగ్ భూముల విషయంలో పోలీసు స్టేషన్లకు, కోర్టులకు పోయిన సందర్భాలు సైతం ఉన్నాయి.

### పక్కా ప్రణాళికతోనే మల్లారెడ్డి హత్య...

పందికుంట గ్రామ సమీపంలో హత్యకు గురైన న్యాయవాది మల్లారెడ్డిని హత్య చేసేందుకు ప్రత్యర్థులు పకా ్క ప్రణాళికను రూపొందించుకున్నట్లు తెలుస్తుంది. ములుగు జిల్లా కలెక్టరేట్ వచ్చిన ఆయనను ప్రత్యర్థులు పరిశీలించుకుంటూ ఆయన కదలికలపై నిఘాతో ఉన్నట్లు సమాచారం. జిల్లా కేంద్రంలో పనులు ముగించుకొని హన్మకొండ వెళ్తున్న క్రమంలో పథకం ప్రకారం కత్తులతో పొడిచి చంపడం దారుణం.

### నిందితుల కోసం పోలీసుల గాలింపు...

న్యాయవాది మల్లారెడ్డి హత ్య జరుగగా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును పరిశీలించారు. న్యాయవాది డ్రైవర్‌ను హత్య ఎలా జరిగందని కొ ంత సమాచారం తెలుసుకొని అదే రోజు ప్రాథమిక విచారణ ప్రారంభించారు. ఎస్పీ సంగ్రాం సింగ్ జీ పాటిల్, ములుగు ఏఎసీ ్ప సుధీర్ ఆర్ కెకాన్ సంఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. ములుగు సి.ఐ జి. శ్రీధర్, ఎస్సై ఓంకార్ యాదవ్ లు కేసు విచారణ వేగవంతం చేస్తున్నారు. నిందితుల కోసం 4 పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నారు.

# ఏసీబీ వలలో చిక్కిన ఎంపీడీవో కుమారస్వామి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు2, ప్రభాతవార్త:

స్టేషన్‌ఘన్‌పూర్ మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న దేశగాని కుమారస్వామి ఐనవోలు గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట కిషోర్ వద్ద రూ.1.40లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. వివరాలలోకి వెళ్లితే... గతంలో స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన వెంకట కిశోర్ ఇటీవల బదిలీపై ఐనవోలు గ్రామపంచాయతీ కార్యదర్శిగా వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో తనకు సంబంధించిన లాస్ట్ పే మెంట్ సర్టిఫికెట్ ఇవ్వాలని కిశోర్ ఎంపీడీవో కుమారస్వామిని కోరగా ఏడునెలల నుంచి తనకు ఎల్పీసి సర్టిఫికెట్ ఇవ్వకుండా రూ.2.40లక్షలు ఇవ్వాలని, ఇస్తేనే ఎల్పీసీ ఇస్తానని ఎంపీడీవో డబ్బులు డిమాండ్‌చేస్తూ కిశోర్‌ను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని తెలిపారు. అంత మొత్తం ఇచ్చుకోలేని కిశోర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. పథకం ప్రకారం ఎంపీడీవోకు రూ.1.40లక్షలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పథకం ప్రకారం హన్మకొండలోని సుమంగళి ఫంక్షన్‌హాల్ వద్ద సోమవారం రాత్రి ఏసీబీ అధికారులు ఎంపీడీవోను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాత్రంతా ఎంపీడీవో ఇంట్లోసోదాలు నిర్వహించిన అధికారులు మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలపరిషత్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు.

### – సోదాలు నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడిస్తాం..: ఏసీబీ డీఎస్‌పీ హరీష్‌కుమార్

హన్మకొండలోని ఎంపీడీవో ఇంట్లో, మండలపరిషత్ కార్యాలయంలో సోదాలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంపీడీవోను కోర్టులో హాజరుపరిచాము. అదేవిధంగా ఎంపీడీవో కుమారస్వామి సొంత గ్రామమైన పాలకురి ్త మండలం ్ఘఏడునూతుల గ్రామంలోని ఆయన ఇంట్లోకూడా సోదాలు నిర్వహిస్తాము.

# కన్న కూతురిని చంపిన తల్లి

(మొదటి పేజీ తరువాయి..)

చంపేశారు. అనంతరం శవాన్ని వారి స్వగృహమైన నర్సింహుల గూడెంకి తీసుకువచ్చి కడుపునొప్పితో మరణించిందని నమ్మించే ప్రయత్న చేస్తుండగా అనుమానంతో అమ్మాయి మామ జక్కుల వెంకన్న 100కు ఫోన్ చేయగా పోలీసు సిబ్బంది వెళ్లి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయంగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేయగా హత్య చేసిన విషయం బయటపడింది. విచారణలో భాగంగా శిరీష కుమారుల నేరం ఒప్పుకోగా అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టడం జరిగింది. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ఎంతటి వారైనా చట్టానికి లోబడి ఉండాలని చట్టం తనపని తాను చేసుకొని పోతుందన్నారు. నిందితులను రిమాండుకు



తరలించడం జరుగుతుందన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన ఎస్సైలు రమేష్ బాబు, తిరుపతి, ఏఎస్సై కృష్ణమూర్తి, సిబ్బందిలను అభినందించారు.

# వీఆర్ఏ మృతితో విషాద చాయలు

చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఉద్యోగ భద్రత లేక మనస్థాపానికి లోనై ఆరోగ్యం దెబ్బతినగా దానికి తోడు కోవిడ్ లక్షణాలతో ఓ వీఆర్ఏ మృతిచెందిన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో మంగళవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లింగగిరి గ్రామంలో కుక్కల(చిలుక) చెన్నమల్లు(68) అనే వ్యక్తి వీఆర్ఏగా పనిచేస్తున్నాడన్నారు. కాగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించి న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని గత పది రోజుల నుండి వీఆర్ఏలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. ఉద్యోగ భద్రత లేక చాలీచాలని వేతనాలతో కొన్ని రోజులుగా చెన్నమల్లు మనస్థాపానికి లోనయ్యాడన్నారు. దీనికి తోడు అనారోగ్య సమస్యలు వెంటాడయన్నారు. ఆరోగ్యం దెబ్బతినడంతో వరంగల్‌లోని ఎంజిఎంలో నాలుగు రోజుల పాటు చికిత్స పొందుతున్నాడన్నారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు అతనికి కోవిడ్ లక్షణలు వచ్చినట్లు నిర్ధారించారన్నారు. చికిత్స పొందుతూనే మృతిచెందాడన్నారు. మృతునికి భార్య ఒక కుమార్తె, ఇద్దరు కుమారుడు ఉన్నారన్నారు.

### అలుముకున్న విషాదచాయలు....

వీఆర్ఏ అకాల మృతిపట్ల గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. నిత్యం గ్రామంలో అందుబాటులో ఉంటూ తనవంతు విధులు నిర్వహించే వీఆర్ఏ మృతిపట్ల కుటుంబ సభ్యులతో పాటు తోటి వీఆర్ఏలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అకాల మరణం చెందిన వీఆర్ఏ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### వీఆర్ఏ సమ్మెలో కరోనా కలకలం...

కాగా కరోనా మహమ్మారి మరోసారి చాపకింద నీరులా వ్యాపిస్తుంది. తాజాగా వీఆర్ఏకు కరోనా వచ్చినట్లు తెలియడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించగా ఒక వీఆర్ఏకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఏడాది కాలం తర్వాత మండలంలో కరోనా నిర్ధారణ కావడం స్థానికంగా ఆందోళన కలిగిస్తుంది. నిత్యం చెట్టు క్రింద కూర్చొని సమ్మె చేస్తున్న వీఆర్ఏలు అంతా తగిన కోవిడ్ నియమనిబంధనలు పాటిస్తూ సమ్మెను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యులు పేర్కొంటున్నారు.

# పత్తి సాగులో మెలకువలు పాటించాలి

రాయపర్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త

పత్తి పంట సాగులో మెలకువలు పాటిస్తే రైతులు అధిక దిగుబడులు సాధించవ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషాదయాల్ అన్నారు. మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తూరు పెరిక వేడు గట్టికల్ గ్రామాలలోని పత్తి పంటను పరిశీలించారు. రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తిలో వచ్చే చీడ పీడలను మొదటి దశలో గుర్తించి అధిక దిగుబడులను సాధించవచ్చని అన్నారు. రైతులు పత్తి పంటల వాడవలసిన గ్రోత్ రెగ్యూలేటర్ని 40 రోజులు కాకుండా 60 రోజులు వాడాలని సూచించారు. మొక్కల ఎదుగుదల గురించి వాటిసస్యరక్షణ పనుల గురించి వివరించారు, డ్రమ్ సీడర్ ద్వారా వరి వేసే పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమలో ప్రధాన శాస్త్రవేత్త ఉమారెడ్డి, శ్రావణ్, నీలిమ, ఎఫ్ఎం జిల్లా కన్సల్టెంట్ సారంగం, రైతు కోఆర్డినేటర్, చెవ్వు కాశీనాథం, మైనను, సుబ్బారావు, మండల వ్యవసాయాధికారి వీరభద్రం, విస్తరణ అధికారి శిరీష పాల్గొన్నారు.

# పేదరికం అనుభవిస్తున్న మాదిగలు

ధర్మసాగర్, ఆగష్టు 02, ప్రభాతవార్త

తరతరాలుగా మాదిగలు, ఉపకులాల వారు పేదరికం అనుభవిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొట్టే చార్లెస్ అన్నారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఎ మ్మార్పిఎస్ మండల ఇంచార్జ బొడ్డు శాంతి సాగర్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలో 14వ రోజుకు చేరుకోగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో అత్యంత పేదరికంలో ఉన్నది కేవలం మాదిగ, ఉపకులాలకు చెందిన ప్రజలేఅని ఆయన ఆవేదనను వ్యకనతం చేశారు. పేదరికం మూలంగా వారు తమ పిల్లలను కార్పోరేటర్ స్కూల్‌లో, కాలేజీల్లో చదివించలేకపోవడం వల్ల విద్య, ఉద్యోగ రంగాల్లో చాలా నష్టపోతున్నారన్నారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జరిగితే మాదిగ, ఉపకులాల వారు పేదరికంనుంచి బయటపడి విద్య, ఉద్యోగ రంగాల్లో ఎక్కువశాతం లబ్ధిపొందుతారని, కావున తక్షణమే బీజేపి ప్రభుత్వం వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశంలోనే ప్రవేశపెట్టాలని కోరారు. గంగారపు శ్రీనివాస్ కోటే శివ కోటేకళ్యాన్, చిలుక రాజు మాచర్ల బాబు, ఎండీకాజా పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి మహోత్సవం

భీమదేవరపల్లి, ఆగష్టు 02, ప్రభాతవార్త

కాకతీయులు నిర్మించిన త్రిపుటేశ్వరాలయంలో మహిళలు నాగుల పంచమి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని ముల్కనూర్ పురాతన శివాలయంలో కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం నందు కొప్పూరు గ్రామ శివారులో పంచముఖ ఆంజనేయ దేవస్థానంలో వంగర శివాలయంలో మల్లారం గ్రామంలోని నరసింహాస్వామి దేవస్థానంలో మహిళలునాగుల పంచమి మహోత్సవం సందర్భంగా మహిళలు పాలుపోసి పసుపు కుంకుమలతో పూలతో అలంకరించి పూజలు ఘనంగా నిర్వహించారు.

## ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడిన వ్యక్తిపై పీడీ యాక్ట్



వరంగల్ క్రైమ్, ఆగష్టు 02, ప్రభాతవార్త

ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడిన నిందితుడిపై వరంగల్ పోలీస్‌కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉద్యోగాల పేరుతో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన నిరుద్యోగుల వద్ద డబ్బు వసూళ్ళకు పాల్పడుతున్న గుంటూరు జిల్లా, పట్టాభిపురానికి చెందిన ఎస్‌కే గౌస్ పై వరంగల్ పోలీస్‌కమీషనర్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మీల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ నిందితుడు గౌస్‌కు వరంగల్ రైల్వే స్టేషన్‌లో కమీషనర్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను అందజేసి చర్లపల్లి కారాగారానికి తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రెండు తెలుగు రాష్ట్రాల నిరుద్యోగులను నమ్మించడచం సంబంధిత ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలకై 8 లక్షల నుంచి 20లక్షల్లో డబ్బు వసూలు చేసిన సంఘటనలో నిందితుడిని మిల్స్ కాలనీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు జూన్ 27న అరెస్టు చేసి అతని నుంచి 20 లక్షల 50వేల నగదు, ఒక ఖరీదైన కారును స్వాధీనం చేసుకున్నారు.

## పిడుగు పాటుతో యువకుని మృతి

మల్హార్‌రావు, ఆగష్టు 2, ప్రభాతవార్త



వ్యవసాయ పనులు చేస్తున్న ఓ యువకుడు పిడుగు పాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందిన విషాదకరమైన సంఘటన మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజ్‌పల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. శాత్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన కాటం రఘుపతి రెడ్డి(28) తమకు చెందిన వ్యవసాయ పొలంలో పని చేస్తుండగా పిడుగు పడి మృతి చెందాడు. మృతుని తండ్రి రాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అందరితో కలిసి మెలసి ఉండే రఘుపతి రెడ్డి మృతితో గ్రామంలో తీవ్ర విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## సూరారం పెట్రోల్ పంప్ వద్ద అదుపుతప్పి కారు బోల్తా

ఎల్కతుర్తి, ఆగష్టు 02, ప్రభాతవార్త

మండలంలోని సూరారం గ్రామం క్రాస్ వద్ద ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కాగా విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను హాస్పత్రికి పంపినారు. కారులో ఉన్న వారంతా ఫార్మసీ విద్యార్థులు ఎగ్జామ్ రాయడానికి వెళ్తున్నపుడు ఘటన జరిగినట్లు వారు తెలిపారు. అందులో ఒక విద్యార్థినికి సీరియస్‌గా ఉండడంతో ఆస్పత్రికి తరళించి మిగతా విద్యార్థులను తన వాహనంలోనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించిన ఎస్సై జక్కుల పరమేష్ అనంతరం పోలీస్ వాహనంలోనే పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లి పరీక్షకు హాజరయ్యేలా చూసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

## కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె



జఫర్‌గఢ్, ఆగస్టు2, ప్రభాతవార్త:

సమస్యలు పరిష్కరించాలంటూ వీఆర్ఏలు చేస్తున్న సమ్మె మంగళవారానికి తొమ్మిదోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్ఏల నిరవధికసమ్మెలో భాగంగా జఫర్‌గఢ్ మండల వీఆర్ఏ జేఏసీ చైర్మన్ మేకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చీపుర్లతో దీక్ష శిబిరాలు, పరిసరాలను శుభ్రంచేస్తూనిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కుల్లాకరుణాకర్, ఎడ్లరవి, చీపురు కృష్ణ, గొడుగు రాజారమేస్, వెంకటేష్, నజీర్‌పాషా పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలి

దేవరుప్పుల, ఆగస్టు2, ప్రభాతవార్త:

మండలంలోని రామరాజుపల్లి గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో గ్రామంలోసర్వేలు నిర్వహించారు. ఈసర్వేలో గడ్డం యాదగిరి పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని దళితవాడ అత్యంత దుర్భరంగా ఉందని, సీసీరోడు ్ల లేక, డ్రైనేజీలేక వీధిలైట్లు లేక దళితవాడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అలాగే గ్రామంలో గత నాలుగు సంవత్స రాల క్రితం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ప్రారంభించారుకానీ ఆ ఇండ్లు ఇప్పటివరకు పూర్తికాలేదన్నారు. మంత్రి దయాకర్‌రావు నియోజకవర్గంలో ఇంతవరకు పనిపూర్తిచేయకపోతే మంత్రి ప్రజలకు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పూర్తిచేసి అర్హులైన పేదలకు అందించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కల్లెపు మల్లయ్య, మదరపు నర్స య్య, కుందల రాజు, జగన్, కృష్ణ, ఎల్లయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్మిక నాయకుడి తండ్రి మృతి

### అంత్యక్రియల్లో పాల్గొన్న బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలయ్య



మామునూర్, ఆగష్టు 02, ప్రభాతవార్త

బీఎన్ఆర్‌కేస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కే అలీ తండ్రి ఎస్‌కే యాకూబ్ (72) సహజ మరణం పొందడంతో ఆ కార్మిక నాయకుడి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం ఇచ్చిన భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బీఎన్ఆర్‌కేఎస్) వ్యవస్థాపకుడు రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల అయిలయ్య ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామంలో ఎస్‌కే అలీ తండ్రి యాకూబ్ అంత్యక్రియల్లో పాల్గొన్న అయిలయ్య కార్మికులను ఉద్దేశించి కార్మికులకు ఏ కష్టం వచ్చిన కమిటీ సభ్యులు ముందుండాలని, కార్మికులకు అన్ని విధాల వెన్నుదన్నుగా ఉన్నపుడే సంఘం బలోపేతంగా నిలబడుతుందన్నారు. ఆలీ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల అయిలయ్యతో రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాటికొండ మధు, జిల్లా అద్యక్షులు వేముల కొండ సంపత్; ఉపాధ్యక్షుడు మూలవీర నర్సి ంహులు, సహాయ కార్యదర్శి జేరిపోతుల భిక్షపతి, ధర్మసాగర్ మండల కార్యదర్శి మల్లంపల్లి ప్రెసిడెంట్ తాటికాయల శంకర్, మండల ఉపాధ్యక్షుడు బొనగిరి సంపత్, మల్లక్‌పల్లి మాజీ అధ్యక్షుడు తాటికాయల వెంకటస్వామి, పలువురు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా పదార్థాల పట్టివేత

### హన్మకొండ ఇన్స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్ జి




వరంగల్ క్రైమ్, ఆగష్టు 02, ప్రభాతవార్త



నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు హన్మకొండ ఇన్స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్ జీ తెలిపారు. మంగళవారం హన్మకొండ లక్ష్మీపురం ఏరియాలో వడ్డెర కులానికి చెందిన పల్లపు సురేష్ తన పాన్‌షాపులో నిషేధిత గుట్కా పదార్థాలు విక్రయిస్తున్న ముందస్తు సమాచారంతో పట్టుకొని అతని వద్ద నుంచి సుమారు 5వేల రూపాయల విలువ గల గుట్కాలతోపాటు అతన్ని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిషేధిత గుట్కా, అంబర్ లాంటిమ త్తు పదార్థాలను విక్రయించినా కొనుగోలు చేసినా శిక్షార్హులవుతారన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



రేగొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త

విద్యుత్ వైరు తగిలి ఆవు మృతి చెందిన సంఘటన పొనగండ్ల గ్రామంలో మంగళవారం జరిగింది. రైతు చిలకల పాణికి చెందిన ఆవు ట్రాన్స్ ఫార్మర్ వైరు తగిలి పాడిఆవు మృతి చెందగా దాని విలువ సుమారు 60 వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సహాయం అందించాలని కోరారు.

## పిడుగుపాటుకు రైతు మృతి



రేగొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త

రేగొండ మండలం పొనగండ్ల గ్రామానికి చెందిన రైతు వంగ రవి (48) పిడుగుపాటుకు మంగళవారం మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కూతుల్లు, ఒక కుమారుడు ఉన్నాడు. మరణించిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ విజయ్ కోరారు.

## పిడుగు పాటుతో మహిళ మృతి



చిట్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు పిడుగుపడి మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ఆరేపల్లి వనమ్మ (55) మంగళవారం మృతి చెందారు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వనమ్మ తన పత్తి చేనులో కలుపు తీయటానికి వెళ్లగా మంగళవారం మద్యాహ్నాం ఉరుములతో కూడిన వర ్షం కురవడంతో చెట్టు సమీపానికి వెళ్లింది. ఈ క్రమంలో పిడుగుపడి వనమ్మ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త నర్స య్య, ఇద్దరు కుమారులు, కుమార్తే ఉన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు టీవీ అందచేత

పాలకుర్తి, ఆగస్టు2, ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా మొదటి ఉప గవర్నర్ వెంకటేశ్వర్‌రావు జన్మదినోత్స వం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని విస్నూర్ ప్రాథమిక పాఠశాలకు డిజిటల్‌క్లాసుల కొరకు 43ఇంచుల స్మార్ట్ టివి, పిల్లలకు టై, బెల్టులు అందచేశారు. అదేవిధంగా గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శీల చంద్రశేఖర్, , కార్యదర్శి చిదురాల మహేందర్, కోశాధికారి జోడు యాకన్న, జోన్‌చైర్మన్ రాఘవరావు, సర్పంచ్ ఎన్.యాకయ్య, ఎంపీటీసీ మాటూరి యాకయ్య, వైద్యులు చంద్రమౌళి, రాహుల్, లయన్స్ క్లబ్ బాధ్యులు డి.కృపాకర్, రాపాక విజయ్, రమేష్, అబ్బాస్ అలీ, ఉప్పలయ్య, సారంగపాణి, వేణుగోపాల్, గజ్జిసంతోష్, మోహనచారి పాల్గొన్నారు.



# పరకాల వార్త

## న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి



పరకాల, ఆగస్టు 02, ప్రభాతవార్త

ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ములుగు న్యాయవాది హత్యకు నిరసనగా మంగళవారం పరకాలలో న్యాయవాదుల నల్లబ్యాడ్జీలు ధరించి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ములుగులో న్యాయవాది హత్య అమానుషమనీ, ఇలాంటి సంఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా న్యాయవాద రక్షణ చట్టం తక్షణమే తేవాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులపై దాడులు,హత్యాకాండలు చాలా సంవత్సరాలుగా జరుగుతున్నాయని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రక్షణ చట్టం రూపొందించి చట్టం సమర్ధవంతంగా నడిచేలా అవసరమైన యంత్రగాన్ని రూపందించాలని డిమాండ్ చేశారు.న్యాయవాధి మల్లారెడ్డిని హత్యచేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పున్నం రాజిరెడ్డి,ఒంటర్ రాజమౌళి, గండ్ర నరేష్‌రెడ్డి,వెంకటరమణ,బందెల స్వామి, సాంబయ్య, రాజు, సురేష్ కుమార్, శంకర్, వేణు, రవికుమార్, రాహుల్, విక్రమ్, సురేష్, శ్రావణ్ కుమార్, రాజయ్య, రమేష్, పరమేశ్వర్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన రేపాల

పరకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త



అజాదీకా అమృత మహోత్సవ పింగిళి వెంకయ్య జయంతి ఉత్సవాల్లో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ రేపాల నర్సింహరాములు మంగళవారం జాతీయ జెండా రూపకర్త పింగిళి వెంకయ్య జన్మదినం సందర్భంగా జతీయ జెండాను ఆవిష్కరించారు. పరకాల పట్టణంలోని అమరవీరుల మైదనాంలో సాతంత్ర్యం సమరయోదుల వారసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేపాల మాట్లాడుతూ వెంకయ్య 146వ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదురకోళ్ల సంపత్, సమరయోదుల వారసులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

పర్వతగిరి, ఆగస్టు02, ప్రభాతవార్త

పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం ఎంపీపీ కమలాపంతులు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో వివిధ గ్రామాల్లో ఈ సీజన్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ప్రజాప్రతినిధులు కోరారు.అలానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెయిన్ గేట్ రిపేర్ చేయించాలని పశువులు,పందులు ఆరోగ్య కేంద్రంలోకి రాకుండా చూడాలని కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ గోపాలరావు ,జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు,స్థానిక ఎంపీటీసిలు మాడుగుల రాజు,బొట్ల మహేంద్ర,ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్,వైద్యాధికారిణి మాధవి,స్టాఫ్ నర్స్,సూపర్వైజర్ ఖీరియా తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో నాగులపంచమి

### నాగదేవతకు పూజలు నిర్వహించిన భక్తులు

### కిటకిటలాడుతున్న ఆలయాలు

పరకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

పరకాల డివిజన్‌లో నాగుల పంచమిని మంగళవారం భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఉదయం నాగదేవత ఆలయాల వద్ద పాలాభిషేకం నిర్వహించారు. హిందు సాంప్రదాయంలో మహిళలు అత్యంత ముఖ్యమైన పండుగగా భావించే నాగుల పంచమిని ఉదయమే సాంప్రదాయ దుస్తులతో అలంకరించుకొని, సమీపంలోని నాగుల పట్టవద్ద పాలు పోశారు. నాగుల పుట్టకు ప్రత్యేకంగా ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. ఇండ్లలో ప్రత్యేకంగా నాగదేవతను మట్టితో తయారు చేసి శోడాసా ఉపచార పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా నాగదేవతను వెండి, రాగితో తయారు చేసిన దానితో మహిళలు పూజలు నిర్వహించారు. ముత్తయిదలకు వాయినాలు ఇచ్చుకున్నారు. నాగదేవతను పూజించడం వల్ల కుటుంబం అంత సు:ఖ సంతోషాలతో ఉంటుందని విశ్వసించారు. పట్టణంలోని కుంకుమేశ్వర ఆలయంలో గల నాగేంద్రుని ఆలయంలో ఉదయం నుంచి నాగేంద్రునికి పాలాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. దక్షిణ ము:ఖ ఆంజనేయస్వామి ఆలయంలో గల నాగేంద్రుని పట్టవద్ద మహిళలు ఉదయం నుంచి నాగేంద్రునికి పాలాభిషేకాలు నిర్వహించారు. శివాలయాల్లో గల నాగదేవతలకు విషేశ పూజలు నిర్వహించి పాలాభిషేకాలు నిర్వహించారు. నాగదేవతలకు పూజలు నిర్వహించిన భక్తులు పాలతో సోదరీ సోదరుడికి కల్లను కడిగారు. అలా సోదరి సోదరుడికి కళ్లను కడగడం వల్ల తమ బందం కళాకాలం నిలుస్తుందని విశ్వసించారు. తమ సోదరి సోదరులకు కానుకలు అందించారు. అల్ల కళ్లను కడగటం వల్ల తమ సోదరులు ఆరోగ్యంగా ఉంటారని నాగదేవత అనుగ్రహం వల్ల మంచి ఫలితం కలుగుతుందని భావించారు.



## ప్రజా సంగ్రామ యాత్రకు తరలిన బిజెపి నాయకులు

పరకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో తలపెట్టిన 3వ విడుత ప్రజా సంగ్రామ యాత్రకు మంగళవారం పరకాల పట్టణ బిజెపి నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో బిజెపి కార్యకర్తలు బయటుదేరి వెళ్లారు. రాష్ట్రంలో నియంత్రిత్వ, కుటుంబపాలన, అవినీతి విముక్తి కోసం ప్రజా సంగ్రవ యాత్ర నిర్వహించడం జరుగుతుందని బిక్షపతి అన్నారు. ఈ మేరకు రాష్ట్ర కార్యకర్గ సభ్యులు కాచం గురు ప్రసాద హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతిలాల్, కార్యదర్శి ఎర్ర రామన్న, పరకాల మండల అధ్యక్షులు పుట్ట రవీందర్, కిసాన్, మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం తదితరులు తరలివెళ్లారు.



## ఘనంగా పింగిలి వెంకయ్య 146వ జయంతి వేడుకలు



పరకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ జాతీయ పతాక రూపకర్త దివంగత పింగిళి వెంకయ్య 146వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను ఆధ్వర్యంలో పింగిళి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ పింగిళి వెంకయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా మచిలిపట్నం సమీపంలో ఉన్న ప్రస్తుతం మొవ్వ మండలంలోని బట్ల పెనుమర్రు గ్రామంలో హనుమంతరాయుడు, వెంకటరత్నమ్మ, దంపతులకు జన్మించారని, చిన్నతనం నుంచే దేశభక్తి భావంతో అనేక కార్యక్రమాలు నిర్వహించే వారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో సుధీర్ఘమైన పోరాటం చేశారన్నారు. భారతదేశ జాతీయ పథాక రూపకర్త పింగిళి 1916లో భారత దేశానికి ఒక జాతీయ పతాకం అనే ఆంగ్ల గ్రంధాన్ని రచించారని, ఆయనను ప్రతి ఒక్కరు స్మరించుకుంటూ నివాళ్లు అర్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస ్థ చైర్మన్ బొచ్చు వినయ్, పిఏసిఎస్ మాదారం చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, సమన్వయ కమిటీ సభ్యులు పావుశెట్టి వెంకన్న, తెరాస అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పంచగిరి శ్రీనివాస్, బొచ్చు వెంకటేష్, మొలుగూరి శ్రీనివాస్, బియాబాని, దుప్పటి సుజయ్, రాణా, అల్తాఫ్, బొట్ల రవి, స్రామాట్, జెపి, ఏకు రఘుపతి, ఫారెస్ట్ మొగిళి, రాజ, రమేష్, డబ్బాలు, రవి, బొచ్చు కర్ణాకర్, బరిగెల ప్రతాప్, బండారి రాజు, ఏరుకొండ అవినాష్, ఒంటేరు అశోక్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణ

పర్వతగిరి,ఆగస్టు 02, ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని అన్ని ప్రాథమిక మరియు ప్రాథమికొన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా శిక్షణ జరుగుతుంది.పర్వతగిరి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఈ శిక్షణ శిబిరాన్ని పర్వతగిరి మండల విద్యాశాఖధికారి చదువుల సత్యనారాయణ సందర్శించారు.విద్యార్థులకు చదవడం, రాయడం, చతుర్విద ప్రక్రియలను నేర్పడంపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేవారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలన్నింటినీ బోధనలో అమలు పరుస్తూ విద్యార్థుల్లో ఆశించిన అభ్యసన సామర్థ్యాలు సాదించుటకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ శిక్షణా కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ గయపు.లింగారెడ్డి,కోర్సు డైరెక్టర్ ఎండి జలీల్,శిక్షణలో ఆర్‌పిలు(రిసోర్స్ పర్సన్)గా వ్యవహరిస్తున్న కె.శ్రీనివాస్,టి.శ్రీధర్ గౌడ్, టి.చైతన్య, కిషోర్, టెక్నికల్ పర్సన్ గారే జయరాజ్ అన్ని ప్రాథమిక, ప్రాథామికొన్నత పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వీఆర్ఏలకు పే స్కేలును అమలు చేయాలి

రాయపర్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త

వీఆర్ఏలకు పేస్కేలు జీవోను అమలు చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు నిర్వహిస్తున్న నిరవధిక దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామి మేరకు వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను అమలు చేయాలని అన్నారు. అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని కోరారు. 60 సంత్సరాలు పైబడిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ మండల సీనియర్ నాయకులు ఉల్లేంగుల యాదగిరి, గొబ్బెట బాబు, మచ్చ నీలయ్య, కోతి వీరన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి భగవాన్, పిఏసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, కరసబోయిన రాజు, యాకుబ్, వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ ప్రాంత వరద బాధితులకు సిఎం ఒరగపెట్టిందేమి లేదు

### ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:** ఢీల్లీ వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ ప్రాంత వరద బాధితులకు, నగర ప్రజలకు ఏమి తెచ్చారో చెప్పాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి డిమాండు చేశారు.

మంగళ వారం హన్మకొండలోని కాంగ్రెస్ భవనంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదోడిపై అధిక ధరలతో నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా ఈ నెల 5న హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన ధర్నా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు ఏటూరు నాగారం, మంగపేట, భద్రాద్రి కొత్తగూడెం తదితర ప్రాంతాలు పూర్తిగా గ్రామాలు ముంపుకు గురై ఆస్తి నష్ట, ప్రాణ నష్టంతో పాటు నిరాశ్రయులై ఎంతోమంది బాధపడుతున్నటు వంటి సందర్భంలో వరంగల్‌కు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ నామమాత్రంగా ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు. కేసీఆర్ నిన్నటివరకు ఢిల్లీ పర్యటన చేసి వరద బాధితులకే ఏదో వరాలు తీసుకువస్తారని ప్రజలు ఆశించగా వారి ఆశలపై నీళ్లు చల్లారని రాజకీయ ప్రయోజనాలకోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ దారి మళ్లించే కార్యక్రమాలను ఒడిగడుతున్నారు. వరద బాధితుల పట్ల కేంద్రానికి గాని, రాష్ట్రానికి గాని చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 5న చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలను, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాజయ్య, కాంగ్రెస్ నేతలు నామిండ్ల శ్రీనివాస్, కార్పోరేటర్లు తోట వెంకన్న, పోతుల శ్రీమాన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, మైనార్టీ నేతలు అయుబ్, అజీజుల్లా బేగ్, నాయకులు పులి అనిల్ కుమార్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బంక సరళ, బంక సంపత్, రాజు, అంకూస్, స్వప్న, సమత, స్రవంతి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌రెడ్డి, సతీష్, తదితరులు ఉన్నారు.




## ఆత్మగౌరవం గురించి మట్లాడే హక్కు కాంగ్రెస్, బిజెపికి లేదు

### ఆగ్రోస్ మాజీ చైర్మన్ లింగంపల్లి కిషన్ రావు




**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:** కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులకు ఆత్మగౌరవం గురించి మట్లాడే హక్కు లేదని టీఆర్ఎస్‌లో గౌరవం, పదవులు అనుభవించిన కొందరు స్వార్ధపరులు పార్టీ మారుతూ టీఆర్ఎస్‌ను ఆత్మగౌరవం లేదనడం హాస్యాస్పదమని ఆగ్రోస్ మాజీ చైర్మన్ లింగంపల్లి కిషన్ రావు అన్నారు. మంగళవారం హరిత కాకతీయలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ పదవులు, మంత్రి పదవులు అనుభవించి పార్టీ నుండి బయటకు వెళ్లే సమయంలో ఆత్మకోసం అంటూ టీఆర్ఎస్ పార్టీపై బురద చల్లుతున్న నాయకులు ఆత్మవంచన చేసుకోవాలని హెచ్చరించారు. నాటి ఉద్యమ నేత నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ దశలవారీగా టీఆర్ఎస్ ఉద్యమ నేతలకు అవకాశం కల్పిస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అన్ని వర్గాలను, అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న టీఆర్ఎస్, బిజెపి నేతలు రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ఆత్మగౌరవం పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ ద్రోహులైన బిజెపి, కాంగ్రెస్ నేతలకు ఆత్మగౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని ఆ పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలంగాణ ద్రోహి వ్యతిరేకి అని అనడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లో మంచి నాయకులుగా పేరున్న వెంకయ్యానాయుడికి రాష్ట్రపతిని చేయకుండా అవమానించారని, బిజెపి విధానాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా తెలంగాణ ఉద్యమనేతలు సారంగపాణి, నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టీఎస్ పీజీఇసెట్-2022 పరీక్ష ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** తెలంగాణ టీఎస్ పీజీఇసెట్-2022 పరీక్షలు ప్రారంభమైనవని వరంగల్ రీజియన్ కన్వీనర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గాదె సమ్మయ్య తెలిపారు. ఈ ఎంట్రెన్స్ పరీక్ష ఆగస్టు2న మొదలై ఆగస్టు 5వరకు నిర్వహించబడుతున్నదని, 12మంది అబ్జర్వర్ల సమక్షంలో కన్వీనర్, కోకన్వీనర్, రీజినల్‌కో ఆర్డినేటర్ ఆధ్వర్యంలో వరంగల్,నర్సంపేటలో ఉదయం, మధ్యాహ్నం షిఫ్టుల వారిగా పరీక్ష నిర్వహించబడుతుందని, మంగళవారం 2168మంది విద్యార్థిని విద్యార్థులకు అలాట్మెంట్ చేయగా ఇందులో 1989మంది హాజరు కాగా, 179మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. బిఫార్మసీ,బీటెక్ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఫార్మసీ అండ్ ఎంటెక్ ప్రవేశం కొరకు స్టేట్‌కౌన్సిల్ ఫర్ హయ్యార్ ఎడ్యుకేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని రీజినల్ కో-ఆర్డినేటర్ ఆచార్య గాదె సమ్మయ్య కోవిడ్ నిబంధనలు పాటిస్తూ టీఎస్ పీజీఇసెట్ విజయవంతంగా వరంగల్, నర్సంపేటలో నిర్వహించామని తెలిపారు.



## వాగ్దేవి కళాశాలలో మంత్ర 2కె22 పోస్టర్ ఆవిష్కరణ




**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నయీమ్‌నగర్‌లోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఈనెల 10న మంత్ర 2కె22 పేరిట జరగబోయే రాష్ట్రాస్థాయి ఎంబీఏ విద్యార్థుల సదస్సుకు సంబంధించిన గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కళాశాలలో రాష్ట్రస్థాయి ఎంబీఏ విద్యార్థుల సదస్సు మంత్ర వంటి వాటిని గత 15సంవత్సరాలుగా ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నామని, ఎంబీఏ డైరెక్టర్ ఆచార్యకె.రాజిరెడ్డి తెలిపారు. సదస్సులో రాష్ట్రంలోని వివిధ ఎంబీఏ కళాశాల విద్యార్థులు పాల్గొంటారని, వారికి వివిధ మేనేజ్‌మెంట్ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పారితోషికాలను ప్రధానం చేయనున్నట్లు కళాశాల ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.మహేంద్రకుమార్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్‌సిహెచ్. దేవేందర్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ వాహినిదేవి, కళాశాల ప్రిన్సిపాల్ శేషాచలం ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## బీసీ గురుకులంలో జిల్లాఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ



**శాయంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** శాయంపేట బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని బాలుర వసతి గృహాన్ని మంగళవారం హన్మకొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వాసురామ్ ఆకస్మికంగా తనికీ చేసి వసతి గృహ విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వివిధ రకాల సీజనల్ వ్యాధుల గురించి వారికి వివరించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేశారు. అనంతరం వసతిగృహంలో సానిటేషన్‌ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## అర్థశాస్త్ర విభాగంలో హరితహారం



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** కేయూలోని అర్థశాస్త్ర విభాగంలో హరితహారం కార్యక్రమం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో అర్ధశాస్త్ర విభాగాధిపతి ఆచార్యసురేష్‌లాల్ పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ సాంబశివరావు సుమారు 50మంది వాలంటీర్లు క్లీన్ అండ్ గ్రీన్‌కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ రాజేష్, డాక్టర్‌రమేష్, డాక్టర్‌సత్యనారాయణ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు, దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ



**శాయంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని ఎంపీడీవోకార్యాలయంలో జరిగిన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, దివ్యాంగులకు వీల్‌చైర్‌లు పంపిణీచేశారు. అనంతరం గండ్ర జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హాలీంకో స్వచ్ఛందసంస్థ ద్వారా దివ్యాంగులకు వీల్‌చైర్‌లను అందచేశారు. అనంతరం మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి వసతుల గురించి ప్రిన్సిపాల్ సుభాషిని ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ నందం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షలలో 25మంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** కేయూ పరిధిలో డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్‌పరీక్షలలో 25మంది విద్యార్థులు మాల్‌ప్రాక్టిసు కింద బుక్‌చేసినట్లు, నిబంధనల ప్రకారం వీరిపై చర్యలు ఉంటాయని, ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 13మంది, ఎఆర్ఎస్ డిగ్రీ కాలేజిలో ఐదుగురు, పులజి బాబా డిగ్రి కాలేజిలో ఒకరు ఖానాపూర్ కేఎన్ఆర్ డిగ్రీ కాలేజీలో ఇద్దరు, ఖమ్మంలో నలుగురు ఉన్నట్లు పరీక్షల నియంత్రణ ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ ఎ.నరేందర్, జె.మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు.




# వీఆర్ఏల సేవలు రెవిన్యూ శాఖలో కీలకం

**ఖానాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త**

రెవిన్యూ శాఖకు ప్రజల మధ్య వీఆర్ఏలు అందిస్తున్న సేవలు అభినందనీయమని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఖానాపురం మండల కేంద్రంలో వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 9వ రోజు చేరుకున్న సందర్భంగా బీఎస్పీ పార్టీ నర్సంపేట నియోజకవర్గ అసెంబాళ్ల అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌తో పాటు బీఎస్పీ పార్టీ నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన కొనసాగుతుందని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలని లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని శ్రీనివాస్ హెచ్చరించారు. రెవిన్యూ శాఖలో వీఆర్ఏలది కీలక పాత్రతో పాటు ముఖ్య భూమిక పోషిస్తుందని వీఆర్ఏలు అటు ప్రభుత్వానికి మరియు గ్రామ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ వారి ఉద్యోగాన్ని నిర్వహిస్తారని ఆయన కొనియాడారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల పట్ల సరైన నిర్ణయం తీసుకొని వారి డిమాండ్లను నెరవేర్చాలని డ్యాగల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఎస్పి పార్టీ వీఆర్ఏలకు అండగా ఉండి వారి డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కన్వీనర్ గద్దం సుభద్ర, ముదిరాజ్ జిల్లా నాయకులు పాలకుర్తి విజయ్‌కుమార్, నియోజకవర్గ కోశాధికారి ఒంటరి రాములు, నర్సంపేట పట్టణ నాయకులు బానాల భాస్కర్, శిరంశెట్టి రాజేందర్‌లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జేసీ పిలుపు మేరకు నిరవదిక సమ్మె చేయటకు నిర్ణయించి నెక్కొండ మండల వీఆర్ఏలు 9వ రోజు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు శాంతియుత నిరసన సమ్మెను కొనసాగించారు. ఇట్టి సమ్మెను ముఖ్యమంత్రి వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలి. అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఇట్టి డిమాండ్స్ ముఖ్యమంత్రి హామీలు నెరవేర్చే వరకు ఇదే విధంగా సమ్మెను కొనసాగిస్తామని రాష్ట్ర వీఆర్ఏలు నిర్ణయించుకోవడం జరిగింది. ఇట్టి సమ్మెలో వీఆర్ఏల వరంగల్ జిల్లా జెఏసీ కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్, నెక్కొండ మండల జేసీ చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లూటూరి రవికుమార్, సెక్రటరి జనరల్ మహమ్మద్ ఖాసీం, మహమ్మద్ సహారా, తదితరులు పాల్గొన్నారు.





## పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఆరోగ్యకరం



**ఖానాపురం, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టిస్తే బిడ్డకు ఎంతో ఆరోగ్యకరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఖానాపురం మండల కేంద్రంలో ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి బిడ్డకు ముర్రుపాలు పట్టించడం ద్వారా వ్యాది నిరోధక శక్తి పెరిగి శిశువుకు రోగాలు దరిచేరవన్నారు. సరైన అవగాహన లేని కారణంగా ముర్రుపాలు బిడ్డకు తాగకపోవడంతో త్వరగా వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందన్నారు. బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లి రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. తల్లిపాలలో ఖనిజాలు, మాంసకృత్తులు, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటాయన్నారు. పిల్లలకు అస్తమా, మలబద్ధకం రాకుండా ఉంటాయని వివరించారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి మానసిక ఒత్తిడి, రక్తస్రావం తగ్గుతుందని అన్నారు. తల్లిపాలు ముద్దు, డబ్బాపాలు వద్దు అనే ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులకు, ఆరోగ్య కార్యకర్తలకు అంగన్‌వాడీలకు సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ శాఖమూరి చిరంజీవి హరిబాబు, అంగన్‌వాడి టీచర్లు నాగమణి, మల్లికాంబ, దేవేంద్ర, సుజాత, హైమ, మణి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి కేకల పోరాటమే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం



**నర్సంపేట,ఆగస్టు 02, ప్రభాతవార్త**

ఆకలి కేకల పోరాటమే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం అని దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. 11రోజు రిలే నిరాహార దీక్షలకు దళితరత్న కల్లేపల్లి ప్రణయ్‌దీప్ మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి 11వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మంగళవారం రోజు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నర్సంపేట టౌన్ 11 రోజు చేరుకున్న రిలు నిరాహార దీక్షలకు సభాధ్యక్షులుగా ఎర్ర సాయి చందు ముఖ్య అతిథిగా కల్లేపల్లి ప్రణయ్ మహాజన సోషలిస్ట్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ అందే రవి దళిత బలిహీన వర్గాల రిజర్వేషన్ పోరాటం ఎమ్మార్పిఎస్ఎంఎస్పి ఆధ్వర్యంలో 11వ రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు ఉద్దేశించి మాట్లాడుతూ ఆకలి కేకల పోరాటమే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం పోరాటమే అని అన్నారు. పార్లమెంట్ ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశాలలోని ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాదించి పెట్టిన ఎస్సీ రిజర్వేషన్లు అమలులో ఉమ్మడి విధానం కొనసాగించడం వలన దళితులలోను అతి వెనుకబడి ఉన్న మెజార్టి దళిత కులాల ప్రజలు రిజర్వేషన్లు తమ న్యాయమైన వాటా పొందలేకపోయారు. ఆ విధానం వలన వెనుకబడిపోయిన మాదిగ మరియు ఉపకలాల ప్రజల పక్షాన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాదనకై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత 28 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసు. ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటానికి ఇంతవరకు ఎన్నో ఆటుపోట్లు మధ్య ఉద్యమాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నాం. వివిద కమిషన్ల నివేదికలను అసెంబ్లీలో జరిగిన తీర్మానాలు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలి. ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు, ప్రజా కళాకరుడు తాళ్ల సునీల్, కొండపల్లి లావణ్య, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రతినిధి గు ంపుల మాలతి, ఎంఎస్పీ నాయకురాలు మిట్టపల్లి రాధిక, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ అంబేద్కర్ నగర అధ్యక్షులు మునిగే యాకుబ్, వేల్పుగొండ రాజు, మాదాసి బాబు, గుండేటి వీరేశం, రాజన్న, ఉప్పన్న, మాతంగి బాబుసాంబన్న, జుధాకర్, లావణ్య, సుమలత, సమ్మక్క, సారక్క, స్వాతి, నిర్మల, విజయ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులపంచమి వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త**



పట్టణంలో పలు ఆలయాల్లో ఘనంగా నాగేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శింజనేయస్వామి ఆలయంలో సంతాన నాగేంద్రస్వామికి విశేష పూజలు, అభిషేకాలు, ఘనంగా జరిగాయి. శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక శివాభిషేకాలు, లక్ష్మీదేవి, నిత్యకుంకుమార్చనలు వైభవంగా జరుగుతున్నాయని ఆలయ అర్చకులు తెలిపారు.

## అభయాంజనేయ స్వామి నూతన కమిటీ ఎన్నిక

**ఖానాపురం, ఆగస్టు 2,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీఅభయాంజనేయస్వామి నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ గౌరవ అధ్యక్షులు ఉప్పు రాజు తెలిపారు. అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా రాజు, ప్రధాన కార్యదర్శిగా శివరామకృష్ణ, కోశాధికారిగా రమేష్, సహాయ కార్యదర్శిగా అశోక్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్, బిక్షపతి, శ్రీకాంత్, సురేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు

**నెక్కొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త**

మండలంలోని సూరిపల్లి గ్రామం మాజీ సొసైటి మాదాటి శ్రీనివాస్ అమ్మమ్మ దొమ్మటి పాపమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నెకొ ్కండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు గంధం సుధాకర్, మేరుగు విజయ్, అన్వర్, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షులు బోడ శ్రీకాంత్‌నాయక్, గ్రామనాయకులు పాల్గొన్నారు.



## నల్లబెల్లిలో ఘనంగా నాగులపంచమి వేడుకలు

**నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త**

మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలో అభయ నాగేంద్రస్వామి దేవాలయంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చే మొదటి పంచమిని నాగుల పంచమిగా భక్తులు నాగేంద్రస్వామి పుట్టల పాలుపోసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులేకాక ఇతర గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త**

తిమ్మంపేట గ్రామానికి చెందిన శ్రీరాముల సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండల శాఖ అధ్యక్షుడు యాదగిరి సుధాకర్ పరామర్శించి మంగళవారం ఆర్థికసహాయం అందజేశారు. మృతుడికి కుమారుడు అశోక్, కిషోర్, ఒక కూతురు ఉన్నారు. ఈ పరామర్శలో ఉపాధ్యక్షులు శ్రీరాముల సంపత్, సూత్రపు ప్రభాకర్, యాదగిరి కర్ణాకర్, యాదగిరి మురళి, శ్రీరాముల లక్ష్మినారాయణ, శ్రీరాముల సంతోష్ పాల్గొన్నారు.



# మండలం ఏర్పాటు అధిష్టానం దృష్టికి తీసుకెళతాం

### టిఆర్ఎస్ జిల్లా నాయకులు గోవింద్ నాయక్

*వెంకటాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామాన్ని మండలంగా మార్చే విషయమై పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళతామని టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్ అన్నారు. టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతో పాటు జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజితసమ్మయ్యలు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ నాడే లక్ష్మీదేవిపేట మండలంగా ఏర్పాటు అయ్యేదని, కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా కాలేకపోయిందని తెలిపారు. నేటికి తెరాస నాయకులు మీరు కోరుకుంటున్నట్లు నూతన మండల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష, స్థితిగతులు అనుకూల పరిస్థితుల మేరకు ప్రభుత్వం మండలాల ఏర్పాటు చేస్తుందని, లక్ష్మీదేవిపేట చుట్టూ ప్రజలు బలంగా కోరుకుంటే మీ పక్షాన జిల్లా పరిషత్ లో తీర్మానం ప్రవేశపెట్టి మీ మాటగా నా మాట వినిపిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ బుర్ర రజిత సమ మ్మయ్య మాట్లాడుతూ లక్ష్మీదేవిపేట రెవెన్యూ, జనాభా చుట్టు ప్రక్కల గ్రామాలను కలుపుకొని నూతన మండలం ఏర్పాటు చేయాలన్న ప్రజల కోరికను మండల పరిషత్ తీర్మాణం ఏర్పాటు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టు కుమార స్వామి, మండల శ్రీధర్ రెడ్డి, డిసిసి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు, ఎంపీటీసీ పత్రి దశరథం, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్‌లు తండ రమేష్, ఆదిరెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు వీరగాని సాంబయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తండ నగేష్, జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము, తెరాస మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, సీనియర్ నాయకులు నడిగొట్టు సుదర్శన్, అల్లం కుమార స్వామి, ఆత్మ డైరెక్టర్ పోరిక సీతరాం నాయక్, ఉపసర్పంచ్ వేల్పుల సమ్మయ్య, తెరాస ఉపాధ్యక్షులు అంతగిరి రాజు, నాయకులు గుండె యాదగిరి, డైరెక్టర్ అంతటి మొగిలి, లక్ష్మీపతి, పత్రి రవి, చెన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మండలం ఏర్పాటుకు ఎంతవరకైనా తెగిస్తాం

### నాయి బ్రహ్మణ సంఘం

*ములుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త :*

మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా చేసేంత వరకు ఉద్యమం ఆపమని, ఎంతకైనా తెగిస్తామని నాయి బ్రహ్మణ సంఘం అధ్యక్షులు మురహరి శ్రీకాంత్ అన్నారు. మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని చేపట్టిన 7వ రోజు రిలే నిరాహార దీక్షా శిభిరాన్ని నాయి బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం చేస్తామని సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎంపీటీసీ, సర్పంచ్ మొదలుకొని ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఇలా ప్రతి ఎన్నికల్లో మల్లంపల్లి మండలాన్ని అడ్డు పెట్టుకొని ఓట్లు వేయించుకొని గెలిచిన తరువాత పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఉద్యమానికి సహకరించకపోతే ఎవరికి కూడా నాయి బ్రహ్మణ సంఘం సేవలందించదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురహరి నరేష్, శ్రీనివాస్, విజయ్ కాంత్, శశికుమార్, శ్రీనివాస్, కోటి రాజమల్లు, బండి బాబు, నేరెళ్ల రవి, నేరెళ్ల పోషాలు, ప్రభాకర్, కొండవెల్లి ఎల్లస్వామి, చీకటి మహేందర్, మొగిలిచర్ల తిరుపతి, చంద్రమౌళి, ఆనందం, మురారి శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

**రిలే నిరాహార దీక్షకు బిఎస్‌పి సంఘీభావం...**

రిలే నిరాహార దీక్షకు బిఎస్‌పి ములుగు జిల్లా వైస్ ప్రసిడెంట్ అన్నం మోహన్ కుమార్, మండల అధ్యక్షులు చాగంటి రమేష్, నాయకులు రఘువీర్, వెంకటేష్, తదితర నాయకులు సంఘీభావం తెలిపారు.



## నల్లగుంటలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

### పరామార్శించిన ఎంపీపీ, జడ్పీటీసీ

### టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

### మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

*వెంకటాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో సాద రాజు (50) అనే ట్రాక్టర్ డ్రైవర్ గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, గ్రామ సర్పంచ్ మండల సుచరితాశ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్‌లు గ్రామానికి వచ్చి మృత దేహానికి నివాళులర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రాజు భార్యకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కలి ంచారు. ఈ సందర్భంగా లింగాల రమణా రెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ దృష్టికి తీసుకెళ్లి కుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ ్యక్షులు సాద రమేష్, ఉపస ర్పంచ్ భూక్య శంకర్, యువజన నాయకులు జనగాం రవన్న, నాయకులు మధుసూదన్ రెడ్డి, సంజీవ రెడ్డి, సమ్మిరెడ్డి, రణధీర్ రెడ్డి పాల్గొన్నారు.



## పేదల కోసమే సిఎం రిలీఫ్ ఫండ్

### టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

**వెంకటాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** పేద ప్రజల కోసం సిఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుంట గ్రామంలో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ చొరవతో గ్రామానికి చెందిన ఆర్. వెంకటేష్ కు రూ. 37 వేల 500 లు సిఎంఆర్ఎఫ్ మంజూరు కాగా గ్రామసర్పంచ్ మండల సుచరిత శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీటీసీ గై రద్రమదేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి ల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం రమణా రెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న పేదలను ఆదుకోవడం కోసమే సిఎంఆర్ఎఫ్‌ని ఆయన తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వారిని ఆదుకోవడమే కేసిఆర్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్య శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు సాద రమేష్, యూత్ విభాగం నాయకులు జనగాం రవన్న, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ ఆదిరెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, సంజీవ రెడ్డి, సమ్మిరెడ్డి, రణధీర్ రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.






## గుండె పోటుతో రైతు మృతి

### లక్ష్మీదేవిపేటలో విషాదచాయలు

### టిఆర్ఎస్ నాయకుల సంతాపం

*వెంకటాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో రైతు ఎండదెబ్బకు అస్వస్థతకు గురై గుండె పోటుతో మృతి చెందాడు. దీనితో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి. వివరాలలోకి వెళితే.., గ్రామానికి చెందిన గౌని సత్తయ్య (65) అనే రైతు పొలం పనుల నిమిత్తం వెళ్లగా అస్వస్థతకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో అతడు ఇంటికి వెళ్లి కొద్ది సేపు విశ్రాంతి తీసుకొని తిరిగి పొలానికి కలుపు మందు చల్లేందుకు పొలం వద్దకు వెళ్లగా చాతిలో నొప్పి వచ్చి అక్కడికక్కడే చనిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, తోటి రైతులు మృతదేహాన్ని పొలం వద్ద నుండి ట్రాక్టర్‌లో ఇంటికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డిలతో పాటు స్థానిక టిఆర్ఎస్ నేతలు మృతుని కుంటుంబానికి సంతాపం తెలిపారు.



## తొలిమెట్టును విజయవంతం చేయండి

### ఎంఈఓ సామల శ్రీనివాస్

*ములుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త :*

తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా 3 రోజుల శిక్షణను తీసుకున్న ఉపాధ్యాయులు పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేయాలని ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు. ములుగు, వెంకటాపూర్ మండలాల ఉపాధ్యాయులకు తొలిమెట్టు మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయనతో పాటు క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో విద్యార్థులకు చేరేలా చూడాలని, ప్రతి ఉపాధ్యాయుడు పాఠ్య ప్రణాళిక, వార్షిక ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ ముగింపు కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు తొడుపునూరి కిశోర్, శివప్రసాద్, మహేందర్, కృష్ణ మోహన్, షర్మిల, రాందేవ్, వెంకటేష్, రాజయ్య ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మల్లారెడ్డి అంతిమ యాత్రలో ఎమ్మెల్యే సీతక్క

**ములుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** హన్మకొండ అడ్వకేట్ కాలనీకి చెందిన న్యాయవాది మల్లారెడ్డి పందికుంట వద్ద హత్యగావించగా ఆయన ఆంత్య క్రియలకు ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు రోదిస్తుండగా ఆమె వారిని ఓదార్చారు. సీతక్క వెంట కాంగ్రేస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



# పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

**మహబూబాబాద్, ఆగస్టు 02, ప్రభాతవార్త:**
ఇటీవల జిల్లాలోని పలు వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక ప్రతి వసతి గృహానికి జిల్లా స్థాయి అధికారిని నియమించారు. దానిలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అనంతరం వసతి గృహంలోని విద్యార్థులతో మాట్లాడుతూ భోజన సౌకర్యం, రాత్రి సమయంలో విద్యాబోధన, నాణ్యమైన వస్తువులను ఉపయోగించాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని, వ్యక్తిగతంగా పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. మంచిగా చదువుకొని భవిష్యత్తులో రాణించాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ హై, కస్తూర్బా గాంధీ పాఠశాలల కోఆర్డినేటర్ విజయ కుమారి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.







## గాలీ..వాన బీభత్సం..!
### - ఈదురుగాలులతో లెచిపోయిన ఇండ్లకప్పులు
### - కూలిన భారీ వృక్షాలు, విద్యుత్‌స్తంభాలు

**శాయంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:**
శాయంపేట మండలకేంద్రంలోని గ్రామాల్లో మంగళవారంసాయంత్రం ఈదురుగాలులతోకూడిన భారీ వర్షం పడటం వల్ల మండలంలోని పలుగ్రామాల్లో విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. ఈదురుగాలులకు పెద్దపెద్ద వృక్షాలుసైతం నేలాకూలాయి. మండలంలోని సాధనపల్లి గ్రామంలో మిట్టపల్లి రాజు, మిట్టపల్లి శ్రీనివాస్, మోరి సరోజన, పుడ మేకల రాజేందర్‌లకు చెందిన ఇంటిపైకప్పు రేకులు ఈదురుగాలులకు లేచిపోయాయి. కాట్రపల్లి గ్రామానికి చెందిన మిరాయల రాధ ఇంటిపైకప్పు కూడా గాలిదుమారంకు లేచిపోవడంతో గ్రామస్తులు వాటి విలువ సుమారు 90వేల వరకు ఉంటుందని తెలిపారు. కాగా, ఆకస్మాత్తుగా వీచిన ఈదురుగాలులుభారీ వర్షానికి ఇంటిపైకప్పులు లేచిపోవడంతో ఇంట్లోని వస్తుసామాగ్రి అంతాకూడా తడిచిపోయాయని, ప్రభుత్వం ఆర్థికంగా సాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.



## ఈవిఎం గోదాంను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**ములుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త :**
ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్ ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం ఈవిఎం గోదాంను పరిశీలించారు. నూతనంగా నిర్మించిన ఈవిఎం గోదాంను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించి వారికి అవగాహన కల్పించారు. ఆయన వెంట డీఆర్ఓ రమాదేవి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, జిల్లా ఎన్నికల కమీషన్ మాస్టర్ ట్రైనర్ విజయ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటిడిఏ పిఓ



**గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త**
పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. వసతిగృహాలలో ఇటీవల చోటు చేసుకుంటున్న సంఘటనల నేపథ్యంలో పిఓ ఆశ్రమపాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా తొలుత పాఠశాల నిర్వహణ రిజిష్టర్లను, హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం అదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న వసతిగృహాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేసారు. ఇటీవల ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు చోటు చేసుకుంటున్నందున తాజా కూరగాయలను ఉపయోగించాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. భోజన తయారీ విశయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కోవిడ్ జాగ్రత్తలు కూడా పాటించాలని కోరారు.

## జీవవైవిధ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత



**జనగామ, ఆగస్టు2, ప్రభాతవార్త:**
జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం ప్రతీ ఒక్కరు బాధ్యత అని, అంతరించి పోతున్న అడవులను, పక్షులను కాపాడాల్సి న బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మంగళవారం క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ జీవ వైవిద్య మండలి, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జీవ వైవిద్య అవగాహన సదస్సు లో ముఖ్య అతిథిగా జడ్పీచైర్మన్ పాల్గొని మాట్లాడారు. జనగామ మున్సి పల్ చైర్‌పర్స న్, పురపాలక సంఘం జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ చైర్మన్‌పోకల జమున అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పీచర్మన్ మాట్లాడుతూ జీవైవిద్యాన్ని పరిరక్షించడంలో గ్రామస్థాయి లో ఉన్న సర్పంచ్‌లు కీలకపాత్ర పోషిం చాలని, జీవవైవిద్యాన్ని పరిరక్షిచం డంలో గ్రామస్థాయిలో ఉన్న సర్పంచ్‌లు కీలకపాత్ర పోషించాలని, జీవవైవిద్య పరిరక్షణ మీదనే సమాజం ఆధారపడి ఉందని, మర్చిపోరాదన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ చెట్లను పెంచే బాధ్యత ప్రజలు తీసుకో వాలన్నారు. రాష్ట్ర సీఎం జీవవైవిద్యాన్ని పరిరక్షించేందుకు హరితహారం చేపట్టి గత ఏడు విడతలలో పచ్చదనాన్ని పెంచుతూ వచ్చారన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షించుకు నేందుకు కృషిచేయాలన్నారు. ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ చెట్లనుకాపా డుకుంటూ జీవకోటి మనుగడకోసం ప్రకృతిని కాపాడుకోవాల్సి న అవసరం ఉందన్నారు. గ్రామంలోఉన్న ప్రజలకు ఈవిషయంపై అవగాహన కలిగించి జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, కౌన్సి లర్లు అనిత, స్వరూప, జడ్పీకో-ఆప్షన్ సభ్యులుగౌస్, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, లింగాలఘణపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ



**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 02, ప్రభాతవార్త:**
జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలలో నెలకొని ఉన్న అనేక సమస్యలను పరిష్కరిం చేందుకు ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రతి వసతి గృహానికి ప్రత్యేకాధికారులను నియమిం చారు. దానిలో భాగంగానే మంగళవారం మండలంలోని రెడ్యాల గిరిజన బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాలను ఆర్డీవో కొము రయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతం, భోజన శాల, తరగతి గదులు, విద్యార్థులకు రోజువారి అందించే పౌష్టికాహారంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించి విద్యాబో ధనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దాలని ఆదేశిం చారు. ఈ తనిఖీలో తహశీల్దార్ నాగభవాని, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, వసతి గృ హ వార్డెన్ మోహన్ నాయక్ ఉన్నారు.

## వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ

**కురవి, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



మండలంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో జిల్లా సంక్షేమాధికారి పూల నర్మద ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విదార్థులను హాస్టల్‌లో వసతి, భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు సరిపడ గదులు లేవని అదేవిధంగా బెడ్స్ నిరుపయోగంగా ఉన్నాయని జిల్లా అధికారుల ధృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆమె వెంట మండల ప్రత్యేకాధికారి రవీందర్ రావు, పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి, వార్డెన్ ధనలక్ష్మి, ఉష, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యవతిని రాథోడ్‌ను పరామర్శించిన పలువురు నేతలు

**కురవి, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



ఇటీవల రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను తెలుసుకొని మంత్రి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో నాయకులు నూకల నరేష్ రెడ్డి, వేముల నరేందర్ రెడ్డి, జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, వీరభద్రం గొల్లపల్లి రజనీకాంత్, రవీరంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా ధర్మసాగర్ రిజర్వాయర్

**-రూ. 4.09 కోట్లతో ధర్మసాగర్ రిజర్వాయర్ పరిసర ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగామారుస్తాం**

**-కుడా ఆధ్వర్యంలో బండ్ అభివృద్ధి పనులకు మాస్టర్ ప్లాన్ సిద్ధం**

**-కుడా చైర్మన్, వైస్ చైర్మన్‌తో కలిసి ధర్మసాగర్ బండ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే**

ధర్మసాగర్, ఆగష్టు 02, ప్రభాతవార్త

ధర్మసాగర్ చెరువు పరిసర ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మంగళవారం ధర్మసాగర్ చెరువు బండ్‌ను కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్,కుడా వైస్ చైర్మణ్ ప్రావీణ్యలతో కలిసి ఎమ్మెల్యే రాజయ్య దర్మసాగర్ బండ్‌ను క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యాటకంగా అభివృద్ధి చేయుటకు అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మసాగర్ రిజయ



ర్వాయర్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గంలనే అతి పెద్ద రిజర్వాయర్ అని తెలిపారు. 1.5 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కలిగి 6 లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు ధర్మ సాగర్ రిజర్వాయర్ నుంచే అందుతుందని అన్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్‌పరిసర ప్రాంతాన్ని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి కుడాచైర్మన్ సుందర్ రాజ్, నగర కమీషనర్ ప్రావీణ్యలతో కలిసి ఇక్కడ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు అనువైన ప్రదేశాల్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. ధర్మసాగర్ రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంలో భాగంగా పేవ్స్ బ్లాక్ రూ. 1.99లక్షలు, లైటింగ్ అరేంజ్‌మెంట్ రూ. 1కోటి 30లక్షలు, ప్లేయింగ్ ఇక్వేప్‌మెంట్స్, రూ. 50లక్షలుసీటింగ్ బేంచీలు కోసం రూ. 5లక్షలు, టాయిలెట్స్ కోసం 25లక్షలతో మొత్తంగా 4.09 కోట్లతో దర్మసాగర్ రిజర్వాయర్ పరిసర ప్రాంతాన్ని ఒక గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంతో ఇక్కడ ప్రజలకు జీవనోపాధి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా దొరుకుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజిని, జడ్పీటీసీ పిట్టల శ్రీలత, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ జుబేదా లాల్ మహ్మద్, వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కాలేరు కరంచంద్, స్థానిక సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, ఎంపీటీసీ బొడ్డు శోభ సోమయ్య, సంబంధిత శాఖ అధికారులు, వివిధ నరగామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

పోచమ్మమైదానం, ఆగష్టు 02, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్‌లోని దేశాయిపేట సీకేఎం కాలేజ్ మైదానం వద్ద మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని 13వ డివిజన్‌కార్పోరేటర్ సురేష్ కుమార్ జోషి, 12వ డివిజన్ కార్పోరేటర్ కావటి కవిత రాజు యాదవ్ కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లలోని ప్రజలందరూ కూడా ఉచిత వైద్య శిభిరానికి విచ్చేసి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా జ్వరాలు రాకుండా ఉండడానికి తమ తమ ప్రాంతాల్లోని ఇంటి పరిసరాలలో నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం వల్ల డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రభవిల్లే ప్రమాదం ఉందని ముఖ్యంగా తమ పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా పాత వస్తువులలో నీరు నిల్వఉండకుండా చూసుకొని ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. అనంతరం సీకేఎం మైదానం చుట్టపక్కల కార్పోరేటర్లతో కలిసి లయన్స్ క్లబ్ బృందం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ లక్ష్మీనారాయణ, లయన్స్ క్లబ్ బృందం, వైద్య సిబ్బంది, టీఆర్ఎస్ పార్టీ 12, 13వ డివిజన్ల అధ్యక్షులు సోల రాజు గణపతి, యాకూబ్ హుస్సేన్ డివిజన్ల ముఖ్య నాయకులు ఆసిఫ్, కాశెట్టి వేణు, పాల్గొనగా సు మారు 200మందికి పైగా స్థానికులకు ఉచిత వైద్య సేవలు అందించామని వారు తెలిపారు.



## తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి వరం

**-ఐసీడీఎస్ వరంగల్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి**

వరంగల్, ఆగష్టు 02, ప్రభాతవార్త

ఆగష్టు 1 నుంచి 7 వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 40వ డివిజన్ సిఆర్‌సి బిల్డింగ్ ఉర్సు కరీమాబాద్ సెక్టార్ ఐసీడీఎస్ వరంగల్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలని ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం మొదలు పెట్టాలని అదనపు ఆహారంతో పాటు బిడ్డకు రెండుసంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలన్నారు. అనంతరం పిల్లలకు మంచిగా పాలిచ్చే తల్లులను ప్రోత్సహించే ఉద్దేశంతో 11 మంది తల్లులకు షీల్డులు స్థానిక కార్పోరేటర్ చే బహుకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఎల్ఎంసీ కమిటీ సభ్యులు సత్తుస్వరూప, సుజాత, అంజలి, భవాని, జ్యోతి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజయ్యను కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు

వేలేరు, ఆగష్టు 02, ప్రభాతవార్త

హన్మకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు మంగళ వారం ఎమ్మెల్యే రాజయ్యను మర్యాద పూర్వకంగా కలిసి పీచర గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మరిజే నర్సింగరావు, ఏలూరి కళ్యాణ్, కొయ్యడ మహేందర్, రమేష్, బాబు, యాదగిరి, ఏలూరి కరుణాకర్, దామెర నరేష్ పాల్గొన్నారు.

## పార్ట్ టైమ్ లెక్చరర్స్ కోసం దరఖాస్తుల స్వీకరణ

**ఎస్ విద్యారాణి, రీజియన్ ప్రాంతీయ సమన్వయ అధికారి**

వరంగల్, ఆగష్టు 02, ప్రభాతవార్త

సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు కళాశాలలుగా ఉన్నతీకరణ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వరంగల్ రీజియన్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎస్. విద్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ వరంగల్ రీజియన్‌లోని ఏడు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలను కూడా జూనియర్ కళాశాలలుగా ఉన్నతీకరించిన నేపథ్యంలో వరంగల్ రీజియన్‌లోని ఏడు బాలికలు, ఒక బాలుర సాంఘీక సంక్షేమ గురుకుల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు, కళాశాలలు హన్మకొండ జిల్లాలోని వరంగల్ వెస్ట్ (బాలికలు), ధర్మసాగర్ '(బాలికలు), ఆత్మకూరు (బాలికలు), పరకాల (బాలురు), పాఠశాలలు, కళాశాలలు, వరంగల్ జిల్లాలోని దుగ్గొండి (బాలికలు) ములుగు (బాలికలు) జిల్లాలోని ములుగు పాఠశాల కళాశాల భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి కాటారం (బాలికలు) పాఠశాలల కళాశాలల్లో



2022 - 23విద్యా సంవత్సరానికి బైపీసీ, ఎంపీసీ గ్రూపుల్లో పాఠాలను బోధించుటకై తెలుగు, ఇంగ్లీషు, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలనీ సబ్జెక్టులలో అర్హత కలిగిన అధ్యాపకుల నుంచి ధరఖాస్తులు కోరుచున్నాము. దరఖాస్తుదారులు సంబంధిత సబ్జెక్టు పోస్టుగ్రాడ్యుయేషన్ చేసి కనీసం రెండు సంవత్సరాల బోధనానుభవం కలిగిఉండాలని బీఎడ్ కలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తు ధృవీకరణ పత్రాలతో పాటు టీఎస్‌డబ్ల్యూఆర్ సీఓఈ(బాయ్స్) మడికొండలో తేది 08 ఆగస్టు 2022 సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే వాక్ కమ్ డమోకి హాజరుకావచ్చని తెలిపారు.

## పాపన్న స్ఫూర్తితో సామాజిక చైతన్య యాత్ర

హన్మకొండ / వరంగల్, ఆగష్టు 02, ప్రభాతవార్త

పాపన్న స్ఫూర్తితో అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర ఘనంగా నిర్వహిస్తామని కేజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కల్లెపు వెంకటయ్యఅన్నారు. నగరంలోని కార్యాలయంలో కేజీకేఎస్ హన్మకొండ జిల్లా కన్వీనర్ సార వెంకటేష్ గౌడ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బుర్ర సుధాకర్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 18 వరకు గ్రామ గ్రామాన సామాజిక చైతన్య యాత్రలు చేసి సభలు, సమావేశాలు నిర్వహిస్తూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి అమరుల యాదిల పేరుతో నిర్వహిస్తున్నామ న్నారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన అమరులు దర్మభిక్షం, బైరు మల్లయ్య లాంటి నాయకుల గురించి నేటి తరానికి



తెలియజేస్తామని జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి అంబేద్కర్ లాంటి సామాజిక నాయకులు, సంఘ సంస్కర్తల జీవిత విశేషాలను వారు చేసిన సేవలను ఈ తరానికి అందిసానతమని తెలిపారు. సర్వాయి పాపన్న స్ఫూర్తితో దోపిడి, పీడనకు వ్యతిరేకంగా పోరాడిన శ్రామిక రాజ్యం స్థాపకు కృషి చేస్తామన్నారు. సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిం చాలని, ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి గౌడ్, వరంగల్ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు నారాయణ గౌడ్, గంగాధర్ గౌడ్, సురుగు రాజేష్ పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో జక్కలొద్ది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

మామునూర్, ఆగష్టు 02, ప్రభాతవార్త



ఖిలావరంగల్ మండలంలోని జక్కలొద్ది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠవాలను సందర్శించడం జరగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ జక్కలొద్దిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేకుండా వంట గదులు లేకపోవడంతో, వంట గది పై కప్పు తుప్పు పట్టి విరగడంతో వంటలను ప్రిన్సిపల్ రూంలో వండే పరిస్థితి పట్టిందన్నారు. పాఠశాల చుట్టుపక్కల చెత్తా చెదారంతో నిండి ఉన్న రూం విద్యార్థులు టాయిలెట్స్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తరగతి గదుల్లో సరైన ఫ్యాన్స్ లైట్లు లేకపోవడం విద్యార్థులు నానారకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇంతవరకు యూనిఫామ్స్, సరిగా పుస్తకాలు కూడా అందలేదన్నారు. వర్షాలు పడుతున్నపుడు తరగతి గదులు, ప్రిన్సిపల్ రూం కురుస్తున్నటువంటి దుస్థితి టాయిలెట్స్ సరిగా లేవని, ఆ శుభ్రమైన వాతావరణం వల్ల పిల్లలు జబ్బున పడే కారణాలు అనేకం అన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి జక్కలొద్ది ప్రాథమిక పాఠశాల మీద చర్యలు తీసుకోవాలని సమస్యలను పరిష్కరించాలని పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తీవ్రమైన ఆందోళనలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, కార్తీక్, సుచరిత, మానస విజేత పాల్గొన్నారు.

## ఐక్యతతోనే కార్మిక సమస్యలు పరిష్కరించబడుతాయి

**-జిల్లా కన్వీనర్ ఎండీ సాధిక్**

మామునూర్, ఆగష్టు 02, ప్రభాతవార్త

కార్మికులు కలిసికట్టుగా ఉండి ఐక్యతతో కార్మికులున్నపుడే సమస్యలు పరిష్కరించబడతాయని హన్మకొండ జిల్లా కన్వీనర్ ఎండీ సాధిక్ అన్నారు. ఈ సందర్భంగా నడికుడ మండలంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం, కార్మిక సమస్యలపై చర్చించడానికి సాధిక్, రాష్ట్ర కార్యదర్శి గిన్నారపు మహేందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్లస్వామి, జిల్లా కో కన్వీనర్‌లు గిన్నారపు రవి, రేనుమల్ల శ్యాంలు కలిసి కార్మిక సంఘం సమస్యల గురించి మాట్లాడి టిబిఎన్ఆర్‌కేఎస్ సంఘ కమిటీ నిర్మాణానికి, కార్మికుల బాగు కోసం పాటు పడాలని రాష్ట్ర జిల్లా కమిటీ నాయకులు కోరారు.

జనగామ వార్త

# ప్రజలను చైతన్యపరిచేది కళాకారులే

## ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండలంలోని శివునిపల్లి గ్రామం శ్రీ పద్మావతి కన్వెన్షన్ హాల్‌లో ఎస్సీ ఉపకులాల జనగామ జిల్లా అధ్యక్షులుమారపాక మనోహర్ బైండ్ల అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఎస్సీ ఉపకులాల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్సీ ఉపకులాలకు చెందిన సింధూ, బైండ్ల, డక్కలి, గోసంగి, మాష్టి, బుడిగజంగాలు, హోలియదాసరి, కాటికాపాల తదితర ఎస్సీ ఉపకులాల వరు వారికులవృత్తులకు సంబంధించిన వేషధారణతో పాల్గొని కళప్రదర్శన చేసి అందరిని అబ్బురపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కళకోసంకాదు కళ ప్రజలకోసమని కళ అనేది కడుపునింపడం కోసం కూడా ఉపయోగపడాలని సూచించారు. ఎస్సీ ఉపకులాలను గుర్తించాలని వారికి గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో ఎస్సీ ఉపకులాల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం మానసిక వికలాంగులకు న్యూట్రీషన్‌కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలోజిల్లా స్టాండింగ్‌కమిటీ చైర్మన్‌మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య, జడ్పీటీసీ ఇల్లందుల బేబిశ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు టి.సురేష్‌కుమార్, మండలపార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, మండల కార్యదర్శి వారణాసి రామకృష్ణ, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# సేవాటాక్సీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త: స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట తెలంగాణ సేవాటాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రమేష్ ఆధ్వర్యంలో నెలకొల్పిన సేవాటాక్సీ ఆల్‌డ్రైవర్స్ అసోసియేషన్ కారా ్యలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా రమేష్ 15మంది డ్రైవర్లకు ఉచితంగా చేయించి ఐదు లక్షల బీమాసౌకర్యంకు సంబంధించిన బీమా పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి సంపత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రడపాక రంజిత్‌కుమార్, స్టేట్ వర్కింగ్‌ప్రెసిడెంట్ నాగపూర్‌సంతోష్, జిల్లా ఆర్గనైజర్ కొయ్యడ రమేష్, ఘన్‌పూర్ అధ్యక్షుడు పులిశ్రీనివాస్, ఆటోయూనియన్ పట్టణ అధ్యక్షుడు రాజారపు జేపాల్, సంజీవ్, గోవింద్, ప్రవీణ్, నవీన్, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

# ప్రజాసంగ్రామ యాత్రకు తరలిన బీజేపీనాయకులు

బచ్చన్నపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త: మూడోవిడత ప్రజాసంగ్రామ యాత్ర ప్రారంభోత్స వానికి జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట నుంచి అధికసంఖ్యలో బీజేపీ



నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జులు పాపారావు, వెంకటరమణ రావడం జరిగింది. బహిరంగసభకు వెళ్లే వాహనాలను బీజేపీ రాష్ట్రనాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేవీఎల్ఎన్.రెడ్డి, బేజాడి బీరప్ప, సద్దిసోమిరెడ్డి, బల్లశ్రీను, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఉమ్మెంతల మల్లారెడ్డి, శీలంకోటి రాజు, జూకంటి గణేష్, రాపాక రాజు, స్వామి, నీళ్ల రమేస్, మహేష్, చంద్రమౌళి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### స్టేషన్‌ఘన్‌పూర్‌లో

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ యాదగిరిగుట్టలో తలపెట్టిన మూడవ విడత సంగ్రామ యాత్ర ప్రారంభోత్సవ బహిరంగ సభకుబయలుదేరిన 150 వాహనాలను స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవం కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ దేశ్ పాండే రాజేశ్వర్‌రావు, జోనల్ ఇన్‌చార్జి శివరాజ్‌యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేష్ పార్టీజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గట్టుకృష్ణగౌడ్, కొలనుపాక శరత్‌కుమార్, బానాల శ్రీనివాస్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గీతకార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త: హరితహారంలో భాగంగా స్థానిక ఆబ్కారీశాఖ వారి ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని పుట్టలమ్మ కుంట కట్టపై ఖర్జూరా మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటుచేశారు. మంగళవారం జరిగి ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ పాల్గొని మొక్కలునాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత, ఖర్జూర మొక్కలను అందిస్తుందన్నారు. ఈసందర్భంగా దాదాపు 500మొక్కలను నాటడం జరిగిందని వాటిని సంరక్షించాలని సురేష్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో ఈవో ఏదునూరి సత్యనరాయణ, సర్పంచ్‌వెంకటయ్య, ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ ఎండి.యాకూబ్, కానిస్టేబుల్ ఎండి.యాకూబ్‌పాషా, ఎం.సరస్వతి, డ్రైవర్ శ్రీనివాస్, గీతకార్మికులు పాల్గొన్నారు.

# నాగులపంచమి ప్రత్యేకపూజలు



జనగామ కల్చరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త: శ్రావణమాసంలో వచ్చే శుద్ధ పంచమిని నాగుల పంచమిగా గరుడ పంచమిగా జరుపుకుంటారు. ఈసంవత్సరం నాగులపంచమి మంగళవారంతో కలిసి రావడంతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీరాంనగర్ కాలనీలో వెలసిన శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో నాలుగు దశాబ్దాల పూర్వపు పుట్ట ఉండటంతోమహిళలు అధికసంఖ్యలో పాల్గొని పుట్టలో పాలుపోసి నాగదేవతను ఆరాధించారు. దేవాలయంలో ఉన్నటువంటి సుబ్రహ్మణ్యస్వామి విగ్రహానికి అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రత్యేకమైన మాసమని నాగుల పంచమి రోజున నాగదేవతలను, సుబ్రహ్మణ్యస్వామిని ఆరాధించడం వలన సమస్త సర్పదోషాలు, కాలసర్ప దోషాలు, కుజదోషాలు, రాహుకేతు గ్రహ దోషాలు, బాలారిష్ట దోషాలు తొలగుతాయని, శ్రీఘ్రవివాహం, సంతానం పొందుతారని భక్తుల విశ్వాసం. ఈ పూజా కార్యక్రమాల్లో కందాడి వరలక్ష్మీ, శైలజ, పాశం విమలరాణి, యెలసాని నాగమణి, శ్యామల, కుర్రెముల ఉమారాణి, ప్రసన్న, తూముకుంట్ల సరోజన, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్‌సప్లిమెంటరీ పరీక్షలు



జనగామ టౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ అడ్వాన్ సప్లిమెంటరీ పరీక్షలు రెండవరోజు మంగళవారం జనగామ జిల్లా వ్యాప్తంగా 12పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని డీఐఈవో బైరి శ్రీనివాస్‌తెలిపారు. ఉదయం ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలకు 1099మంది పరీక్ష రాయాల్సి ఉండగా 165మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 934మందివిద్యార్థులు హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం నిర్వహించిన ద్వితీయ సంవత్సరం పరీక్షలలో208మందికి గాను 21మంది గైర్హాజరు కాగా 187మంది హాజరయ్యారన్నారు. ఉదయం పరీక్షలకు కన్వీనర్ బైరిశ్రీనివాస్, నర్మెట, జిల్లాకేంద్రంలోని పరీక్షాకేంద్రాలను సందర్శించగా, అదేవిధంగా పరీక్షల కమిటీ సభ్యులు శ్రీధర్ల ధర్మేంద్ర, వి.లలిత జిల్లాకేంద్రంలోని పరీక్షాకేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం దేవరుప్పుల, గణపురం, జఫర్‌గడ్ పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు, అలాగే సిట్టింగ్‌సా ్వడ్ బృందంపాలకుర్తి, కొడకండ్ల పరీక్షా కేంద్రాలను సందర్శించడం జరిగిందని తెలిపారు.

# కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

కొడకండ్ల, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మొండ్రాయి గ్రామపార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం మండల అధ్యక్షులు ధరావత్‌సురేష్‌నాయక్ పాలకుర్తి యూత్ అధ్యక్షులు రాజేష్‌నాయక్ మాట్లాడుతూ మొండ్రాయి టీఆర్ఎస్‌పార్టీ నాయకులు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెరాసనాయకులు చిల్లరపనులు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రాబోయేది కాంగ్రెస్‌ప్రభుత్వమేనని, ప్రభుత్వం రాగానే అన్ని తిరిగి ఇస్తామని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షుడు రవీందర్, ఎస్టీసెల్ నాయకులు మురళినాయక్, మాజీసర్పంచ్ చుంచు యాదగిరి, హేమని నాయక్, కర్ణాకర్, సంతోష్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి



మహదేవపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బాలుర బీసీ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి రాజుకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం వార్డెన్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా రాజుకుమార్ మాట్లాడుతూ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు నేటి వరకు నోట్‌బుక్స్, యూనిఫామ్స్ ఇవ్వలేదని, మెను ప్రకారం భోజనం, టిఫిన్స్ ఉండటం లేదని అన్నారు. హాస్టల్‌లో ఫ్యాన్స్ తిరగటం లేదని, ప్రహరిగోడ లేనందున ఇతరులు విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. హాస్టల్‌పైకి సిగరేట్, గుట్కా లాంటివి తింటూ, తాగుతూ హాస్టల్ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో గ్రామ సర్పంచ్‌కు చెప్పినా పట్టించుకోవటం లేదని అన్నారు.

## వరద బాధితులకు అండగా సేవాభారతి



మహదేవపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త

వరద బాధితులకు సేవా భారతి స్వచ్ఛంద సంస్థ అండగా ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడక ప్రతాప్ అన్నారు. మంగళవారం సంస్థ కార్యకర్తలతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండలం సూరారంలోని వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బట్టలు, వంట సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సేవా భారతి ముందుండి బాధితులకు సహాయం అందిస్తుందని అన్నారు. 1986 నుండి సేవలను కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యకర్తలు ప్రవీణ్‌కుమార్, నరసింహస్వామి పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

### యంపిడిఓ పెద్ది ఆంజనేయులు

కాటారం, ఆగస్టు 2, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్ ఆధ్వర్యంలో దోమల స్ప్రేను నిర్వహించారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడూ చర్యలు చేపట్టాలని కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు సూచించారు. కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని పరిసరాల్లో చెత్తా చెదారం లేకుండా తొలగించాలని, నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధుల భారిన పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల పనులను యంపిడిఓ పరిశీలించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటి వాటికి ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు. ప్రతి మొక్క బ్రతికే విధంగా రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు వాటి సంరక్షణకు పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్, కారోబర్ దోమల శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న వీఆర్ఏల నిరసనలు



కాటారం, ఆగస్టు 2, ప్రభాతవార్త

కాటారం తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామ రెవిన్యూ సహాయకులు నిరవధిక సమ్మె చేపట్టగా మంగళవారం పరిసరాలను పరిశుభ్రం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ బండెల జితేందర్, బొడ్డు సతీష్, రాసమల్ల రమాదేవి, మండల చైర్మన్ పట్టి లక్ష్మయ్య, బొతు రాజశేఖర్, పప్పుల రాజేశ్వర్, గజ్జెల సమ్మయ్య, సురేష్, నరేష్, లక్ష్మి, రాజేశం, శ్రీనివాస్, అజయ్, వెంకటస్వామి, వెంకటయ్య, రఘురాం, కళ, సంపత్, బాలరాజు, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

## న్యాయవాది మల్లారెడ్డి మరణం బాధాకరం

కాటారం, ఆగస్టు 2, ప్రభాతవార్త



హన్మకొండకు చెందిన న్యాయవాది ఎం మల్లారెడ్డి మరణం భాదాకరమని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎంఎల్ఏ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల హత్యలు జరగటం పట్ల న్యాయవాదులు భయాందోళనలకు గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## తల్లి పాలతోనే పిల్లల ఎదుగుదల..

-ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్



మహముత్తారం, ఆగస్టు 2, ప్రభాతవార్త

తల్లి పాలతోనే పిల్లల ఎదుగుదల సాధ్యమవుతుందని ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలలో భాగంగా తల్లులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య గౌడ్‌తో పాటు అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, స్వప్న, రాజ సమ్మక్క, లక్ష్మీ, ఆయాలు, పిల్లల తల్లులు మరియు కిషోర బాలికలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

-పోలారం సర్పంచ్ వేల్పుల సరిత-తిరుపతి

మహముత్తారం, ఆగస్టు 2, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలోని పోలారం గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామ సభ మరియు వార్డు సభ్యుల సమావేశాన్ని సర్పంచ్ వేల్పుల సరిత-తిరుపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రోళ్ల బాపు, పంచాయతీ కార్యదర్శి బి.సంపత్, వార్డు సభ్యులు గాద రవీందర్, బొడ్డు నాగమ్మ, పంగ మమత, గాధ సారయ్య మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






## గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్ పంపిణీ



చిట్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంకు జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా స్టడీ మెటీరియల్‌ను జడ్పీటీసీ గొర్రె సాగర్, టిఆర్ఎస్ నాయకులు బుర్ర రమేష్ పంపిణీ చేశారు. డీఎస్సీ, ఎస్ఐ, గ్రూప్స్, పోలీస్ కానిస్టేబుల్ వంటి రాత పరీక్షలకు స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, ఎంపిటిసి కట్కూరి పద్మనరేందర్, మాజీ ఎంపిటిసి గుర్రం సునితతిరుపతి, బావుసింగ్‌పల్లి మాజీ సర్పంచ్ బండి సదయ్య, మండల నాయకులు పెరుమాండ్ల రవీందర్, పట్టణ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టుకు పరామర్శ



చిట్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కట్కూరి మొగిలిని మంగళవారం టియుడబ్ల్యూజే(హెచ్-143) ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ తడుక రాజ్‌నారాయణ, జిల్లా నాయకులు ఎర్రం సతీష్‌కుమార్, బొడ్డు వంశీకృష్ణ పరామర్శించారు. మొగిలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎడమ కాలుకు సర్జరీ కాగా ఈ విషయంను మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ దృష్టికి తీసుకుపోయి సహాయం అందించుటకు కృషి చేస్తామని తెలిపారు. కాగా వారి వెంట ఆకుల హరీష్, చింతల రాజశేఖర్ ఉన్నారు.

## పోస్టాఫీస్ ద్వారా జాతీయ జెండాల పంపిణీ

### రూ.25లకే అందుబాటులో జాతీయ జెండా

### సద్వినియోగించుకోవాలని పోస్టల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ విజ్ఞప్తి

కాటారం, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో భాగంగా పోస్టాఫీస్ ద్వారా జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పోస్టల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. 7,50,000జాతీయ జెండాలు తెలంగాణలోని 31జిల్లాలలో 6214తపాల కార్యాలయాలకు సరఫరా చేయబడుతున్నాయన్నారు. అదేవిధంగా ఆగష్టు 2022 నుండి అమ్మకానికి అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి పోస్టాఫీస్‌లో 30అంగుళాలు, 20అంగుళాలు జాతీయ జెండాలు ఉన్నాయని, జెండాకు కేవలం రూ.25కే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై ఆగష్టు 2022 తేది 13నుండి 15వరకు ప్రజలు వారి వారి ఇండ్లలో జాతీయ జెండాను ఎగురవేయనున్నట్లు తెలిపారు. కావు ఇట్టి సదావకాశంను మంథని పోస్ట్ సబ్ డివిజన్ ప్రజలు వినియోగించుకోవాలని తపాలా ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ కోరారు. ఈకార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు


## కేంద్రబొగ్గు శాఖ మంత్రిని కలసిన వేజ్‌బోర్డు మెంబర్‌లు



**భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త**

కేంద్ర బొగ్గు శాఖామంత్రి ప్రహ్లాద్ జోషిని మంగళవారం వేజ్‌బోర్డు సభ్యులు కలసి వేజ్‌బోర్డులో జరుగుతున్న జాప్యంను వివరించారు. కేంద్ర మంత్రిని కే లక్ష్మారెడ్డి (బిఎంఎస్), ఆర్‌సి సింగ్ (ఏఐటియుసి), నాదులాల్ పాండే (హెచ్‌ఎంఎస్), రామానందన్ (సిఐటియు)లు కలసి 11వ వేతన సవరణ 01.07.2021 నుండి అమలు జరగాల్సి ఉండగా జాప్యం జరుగుతుందని వివరించారు. బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందంపై వెంటనే చర్యలు తీసుకోకుంటే దేశ వ్యాప్తంగా బిఎంఎస్ ఆద్వర్యంలో పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ వెల్లడించారు.

## గోదావరి ముంపునకు గురైన కుటుంబాలను ఆదుకోవాలి



**భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త**

తెలంగాణ ఆదివాసీ గిరిజన సఘం జిల్లా కమిటీ ఆద్వర్యంలో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరను కలసి వినతి పత్రం అందజేశారు. పలిమెల మండలం పంకెన గ్రామానికి చెందిన 20 బాదిత కుటుంబాలతో కలసి గోదావరి ముంపుకు గురైన కుటుంబాలకు శాశ్వత గృహ నిర్మాణాలు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అద్యక్షుడు సూదుల శంకర్, కార్యదర్శి పోలం రాజేందర్, పంకెన మాజీ సర్పంచ్ కాల్వపల్లి సుధాకర్, టిఐజిఎస్ మహముత్తారం మండల కార్యదర్శి అస్వదుల కుమార్, కాల్వపల్లి రాజు పాల్గోన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ వీడ్కోలు





**కాటారం, ఆగష్టు 2, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లీడు బ్యాంకు మేనేజర్‌గా పని చేసి రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళుతున్న సందర్భంగా శ్రీనివాస రావును మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం తరపున మెమెంటో మరియు శాలువాతో ఆత్మీయ వీడ్కోలు పలికినట్లు యంపిడిఓల సంఘం జిల్లా అధ్యక్షులు, కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. అలాగే నూతన యల్‌డియంగా విధుల్లో చేరిన తిరుపతికి బోకేతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా గత నాలుగు సంవత్సరాలుగా జిల్లాలో యల్‌డియంగా పని చేసిన శ్రీనివాస్ చేసిన సేవలను కొనియాడుతూ నూతన యస్‌డియం కూడా అధికారులకు మరియు బ్యాంక్‌లకు సమన్వయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెద్ది ఆంజనేయులుతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి, యంపిడిఓ భూపాలపల్లి కే.అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్‌ల పంపిణీ



**భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో పట్టణ, రూరల్‌కు సంబందించిన కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్‌లను లబ్ధిదారులకు ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రాష్ట్ర అర్ధిక పరిస్థితి ఎలా ఉన్నా సీఎం కేసిఆర్ పేద ప్రజలకు అండగా నిలబడటం కోసం చెక్‌లను విడుదల చేయటం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో రూ. 9,42,500 చెక్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ తదితరులు పాల్గోన్నారు.

## టిఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



**భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త**

భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రేస్ కార్యకర్తలు మంగళవారం ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణరెడ్డి సమక్షంలో టిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిఆర్‌ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మందల లావణ్య, కళ్లెపు రఘుపతిరావు తదితరులు పాల్గోన్నారు.

## గ్రంధాలయానికి పుస్తకాల వితరణ



**మొగుళ్ళపల్లి, ఆగష్టు 2, ప్రభాతవార్త:**

జిఎంఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో మంగళవారం గ్రంధాలయానికి నిరుద్యోగ యువతి, యువకులకు ఏంతో ఉపయోగపడే స్టడి మెటీరియల్, పుస్తకాలను సర్పంచ్ మోటే దర్మరావు గ్రంధాలయ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద, మద్యతరగతి నిరుద్యోగ యువతి, యువకులకు స్టడి మెటిరియల్ ఏంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రూప్ మెటిరియల్‌ని వినియోగించుకుని నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించాలని, అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఏస్ జిల్లా నాయకుడు బుర్ర రమేశ్, గ్రంధాలయ సిబ్బంది సర్వర్, ముత్త తదితరులు పాల్గోన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త**

గ్రామాల్లో సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్‌ఎంపిల సంఘం మాజీ జిల్లా అద్యక్షుడు, సామాజిక కార్యకర్త వంగ కుమారస్వామి అన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున గ్రామాలలో ప్రాణాంతకమైన వ్యాదులు ప్రబలకుండా గ్రామాల్లో ఉండే ఆర్‌ఎంపి, పిఎంపిలు తగు సూచనలు చేయాలని కోరారు. ఆర్‌ఎంపి వైద్యులు తమకు తాము కాపాడుకుంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. అదే విధంగా పూల కుండీలలో, పాత డబ్బాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఇంటి పరిసరాలు పరివుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రోడ్లపై పెట్టిన తినుబండారాలు తినరాదని, ఎప్పటికప్పుడు వేడి పదార్థాలను వండుకొని తినాలని, కాచి వడబోసిన నీటిని తాగాలని సూచించారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



**భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని మంజూర్‌నగర్‌లో నిర్మాణంలో గల ఆలయంకు రూ. 50 వేలను రాజీవ్‌నగర్‌కు చెందిన బడే పుష్పలత–భాస్కర్‌లు వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతికి అందజేశారు. భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆద్వర్యంలో లోకకళ్యాణం కోసం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంను నిరి మ్రస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంకు చెందిన పుష్పలత దంపతులు విరాళంను క్యాంపు కార్యాలయం ఆవరణలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సిరుప అనిల్ పాల్గోన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహముత్తారం, ఆగష్టు 2, ప్రభాతవార్త**

మహముత్తారం, బోర్లగూడెం సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు నేడు ఉదయం 7:30నిమిషాల నుండి 11:30నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ దేవరనేని సంపత్ రావు మంగళవారం ప్రకటనలో పేర్కోన్నారు. 33కేవి ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## సేంద్రీయ వ్యవసాయానికి మూలం గోవులు

**రాయపర్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త**

సేంద్రీయ వ్యవసాయానికి మూలం గోవులని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. మంగళవారం మండలంలోని సన్నూరు గ్రామంలో నందీశ్వర గోశాల ఆధ్వర్యంలో పది మంది రైతులకు 20 లేగదూడలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు గోవులను ఆరాధ్యదైవంగా పూజిస్తారని గోవులను పూజించినట్లతే సకల దేవతలను పూజించినట్లు అవుతుందని అన్నారు. గోవుల నుండి వచ్చే పేడ మూత్రం వలన సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించే అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు.పశు సంపదను పెంచి భవిష్యత్ తరాలకు పెంచి ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరు గోవులను పెంచి వాటినికాపాడాలని ఆయన కోరారు. రైతులు గోవులను పెంచడంలో చూపిస్తున్న ఆదరణను బట్టి మరిన్ని గోవులను తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, సురేందర్; అజయ్, మోడి సర్పంచ్ నలమాస సారయ్య, గోశాల నిర్వాహకుడు లావుడ్య రవీందర్ పాల్గొన్నారు.

# మహిళలకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలి

*మరిపెడ, ఆగస్టు 02, ప్రభాతవార్త:*
డిగ్రీ చదువుతున్న మహిళా విద్యార్థులకు వసతి గృహాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర నాయకులు పెద్దబోయిన వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని



ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వ మహిళల కాలేజీ హాస్టల్‌ను గత మూడు సంవత్సరాల క్రిందట ఏర్పాటుచేసి విద్యార్థినులు లేరనే సాకుతో వసతి గృహాలను ఎత్తివేయడం సరికాదన్నారు. మండల కేంద్రానికి సుదూర ప్రాంతాల నుండి బాలికలు విద్య కోసం కళాశాలలకు వచ్చి ఇంటికి వెళ్లడానికి నానా తంటాలు పడుతున్నారన్నారు. వారివారి గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక సకాలంలో కళాశాలకు రాలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎత్తివేసిన హాస్టల్ తిరిగి మళ్లీ తెరిపించాలని కోరారు. ఈ కార్యక్రయంలో వీఆర్ఏ సునీత, సుప్రియ, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

*మరిపెడ, ఆగస్టు 02, ప్రభాతవార్త:*
మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో మంగళవారం కెవిపిఎస్ జిల్లా



ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గోపి మధుసుధన్, ఉపాధ్యక్షులు కూనం మహేష్, కార్యదర్శి వడ్లకొండ నరేష్, సహాయ కార్యదర్శి గోపి సుదర్శన్, కోశాధికారి వీరన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో కెవిపిఎస్ మండలాధ్యక్షులు మల్లెపాక విజయ్, పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 02, ప్రభాతవార్త:*
ప్రభుత్వం మున్సిపల్ శాఖకు కేటాయించిన వీఆర్వోలను రీకాల్ చేసి సంబంధించిన జీవో 121 రద్దు పరచి సీనియారిటీ ప్రకారం మున్సిపాలిటీ ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వాలని మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సంఘ ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్ఎంఆర్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయకుండా ఇలాంటి చర్యలకు పాల్పడడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని మున్సిపల్ ఉద్యోగులకు న్యాయం జరిగేవరకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఆందోళనలో సంఘ నాయకులు ఇటికల స్వామి, చింతల శ్రీనివాస్, సింగు రమేష్, లింగాల కుమార్, రామకృష్ణ, రామస్వామి, లత, లావణ్య, మురళి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*బయ్యారం, ఆగస్టు 02, ప్రభాతవార్త:*
తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సంఘ కార్యాలయంలో కట్కూరి సాంబయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చూపుతుందని లేబర్ కార్డు లేకపోవటం వలన కార్మికులకు సంక్షేమ పథకాలు అందలేకపోతున్నాయని పేర్కొన్నారు. అనంతరం సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగ్గన్న, తాటి కృష్ణ, రచ్చ ఐలయ్య, పొన్నం నవీన్, వెంకటేష్, నాగేశ్వరరావు, నరేష్, వెంకన్న, రవి, తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

*చిన్నగూడూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:*
గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న ప్రభుత్వోపాధ్యాయుడు మంగళవారం వరంగల్‌లో మృతి చెందారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని జయ్యారం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఉపేందర్ గత కొంతకాలం నుండి కామెర్ల వ్యాధితో బాధపడుతూ అనారోగ్యానికి గురయ్యారని ఉపాధ్యాయుని మృతి పట్ల ఎంపీపి వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చెవుల రాధాముత్తయ్య, రైతు సమితి గ్రామ కమిటీ సభ్యులు ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు తాళ్ల తేజోన్నత రెడ్డి, ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

# మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలి

*దంతాలపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:*
మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే ఈ నెల 6న మండల ప్రజాపరిషత్ నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో గోవిందరావు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పూర్తి స్థాయి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

# వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన అధికారులు

*దంతాలపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:*
ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, ఇతర సౌకర్యాలు కల్పించాలని మండల



వసతి గృహ ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దముప్పారం, సాంఘీక సంక్షేమ వసతి గృహం, మండల కేంద్రంలోని బిసి సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని నాణ్యమైన భోజనంతో పాటు వసతి గృహ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.




# బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకురావాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి**

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 02, ప్రభాతవార్త:*
బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ రాష్ట్రంలో నీ సంగ్రామ యాత్ర నిధులకై ఢిల్లీలో చేపట్టి నిధులు




తీసుకురావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి అన్నారు. మంగళవారం మండలంలోని మల్యాల గ్రామ శివారు దామ్యాతండ గ్రామ పంచాయితీలో మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు తేవడంలో చేతగాని బిజెపి నేత ఎంపీ బండి సంజయ్ అని ఓట్ల రాజకీయాల కోసం యాత్ర చేపట్టటం విడ్డూరంగా ఉందని, ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. ఈ సమావేశంలో బి. అజయ్, పాండురంగాచారి, లింగ్యానాయక్, పెరుగు కుమార్, సందీప్, నవీన్, శ్రావణ్, రవి, సాంబ లక్ష్మి, ఫాతిమా, కొమ్ము నారాయణ, శ్రీనివాస్, సతీష్, తదితరులు ఉన్నారు.

# విఆర్ఏల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన టిజిఎస్

*గార్ల, ఆగస్టు2 ప్రభాతవార్త:*
సమస్యలను పరిష్కరించాలని కోరుతు విధులను బహిష్కరించి స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 9వ రోజుకు చేరుకుంది. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్రకమిటి సభ్యులు భూక్య హరినాయక్ ఆద్వర్యంలో సమ్మె శిభిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి సమ్మెలో పాల్గన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పేస్కేల్ వర్తింపచేసి సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చి యేండ్లు గడుస్తున్నా ఇంతవరకు పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. అర్హులైన విఆర్ఏలకు పదోన్నతులు చేపట్టాలని, సమస్యలను పరిష్కరించేంత వరకు టిజిఎస్ అండగా నిలుస్తుందని అన్నారు. సంఘభావం తెలిపిన వారిలో సంఘం జిల్లా నాయకులు మాళోత్ శాంతికుమార్, మండల నాయకులు పవన్, విజయ్, కుమార్, సమ్మెలో పాల్గోన్న విఆర్ఏల సంఘం మండల అద్యక్షులు వెంకన్న, ఉపాద్యక్షులు భూక్య వెంగళరావు, ఏసుమల్ల శ్రీను, అనిల్, భూక్య శ్రీను, సత్య నారాయణ, నాగేశ్వరావు, నాగరాజు, రాంబాబు, ముత్తయ్య, చంటి, రాము, కాంతమ్మ, వెంకటలక్ష్మి, సులోచన, మౌనిక, పాష, తదితరులున్నారు.




# దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 02, ప్రభాతవార్త:*
ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని దళితులందరికీ ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఈ నెల 7, 8, 9 తేదీలలో సంగారెడ్డిలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, నాయకులు, బానోత్ సీతారాం, నాగరాజు, భిక్షం, వెంకన్న, రాజు, విజయలక్ష్మి, సావిత్ర, సమ్మయ్య, జంపయ్య, నరేష్, కుమార్, శిరీష, తదితరులు ఉన్నారు.



## పుస్తకాలు లేకుండా తొలిమెట్టు ఎక్కేదెలా ..?



పెద్దవంగర,ఆగస్టు 02, ప్రభాతవార్త

పుస్తకాలు లేకుండా తొలిమెట్టు ఎక్కేదెలా అని టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు చిక్కాల సతీష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో జరుగుతున్న తొలిమెట్టు శిక్షణ కేంద్రం వద్ద మద్యాహ్న బోజన విరామ సమయంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు వెంటనే ఇవ్వాలని,స్కూల్ గ్రాంట్స్ విడుదల చేయాలని,శిక్షణలో మౌళిక వసతులు కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల అభిప్రాయాలను తీసుకోకుండా, సమస్యలను పరిష్కరించకుండా తొలిమెట్టు కార్యక్రమాన్ని రుపొందించారన్నారు. ఇది ఉపాధ్యాయులను బోధన వదిలి కేవలం రాతపనిలో నిమగ్నం చేసేలా ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు లేకపోతే తొలిమెట్టు ప్రభుత్వ విద్యకు తుదిమెట్టుగా మారేప్రమాదం ఉందన్నారు. ప్రచారంలో ముందుకు వెళ్తున్న ప్రభుత్వం రెండు నెలలు గడిచిన నేటికి పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా, కనీసం విద్యావాలింటీర్లను కూడా నియమించకుండా ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన లక్ష్యం సాధించలేమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా ఉపాధ్యాక్షుడు సోమారపు ఐలయ్య, నాయకులు నరేష్, ప్రకాష్, అంజనేయులు, లావణ్య, నాగమణి, వెంకటేశం, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

నర్సింహులపేట,ఆగస్టు 2,ప్రభాతవార్త



నేడు మండల సర్వసభ్య సమావేశంను ఎంపిపి బేకుల సుశీల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపిడివో సత్యనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు తగిన సమాచారంతో సమయపాలన పాటిస్తూ హాజరుకావాలని సూచించారు.

## ప్రజా సంగ్రామ యాత్రకు బిజెపి శ్రేణులు



పెద్దవంగర,ఆగస్టు 02, ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపడుతున్న మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట నుండి మంగళవారం ప్రారంభమవుతున్న నేపథ్యంలో మండల బీజేపీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు యాత్రకు భారిగా తరలివెళ్లారు.మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రామచందర్ దావు యాత్రకు బయలుదేరిన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, జిల్లా ఉపాధ్యాక్షుడు రంగు రాములు,ప్రధాన కార్యదర్శి చికటి మహేష్, మండల అధ్యక్షుడు బొమ్మురబోయిన సుధాకర్, నాయకులు తలారి సోమయ్య, జాటోత్ శంకర్, జలగం ఆనంద్, రవీందర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు



పెద్దవంగర,ఆగష్టు 02, ప్రభాతవార్త

మాతృవియోగంతో బాధలో ఉన్నా మంత్రి సత్యవతి రాథోడ్ను పాలకుర్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు,డా.ఎన్ సుధాకర్ రావు పరామర్శించారు.

మంత్రి సత్యవతి మాతృమూర్తి గుగులోత్ దస్మా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఆమె మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,ఆమె ఆత్మకు శాంతి చేకూరలని భగంతున్ని ప్రార్థించారు.

## విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించాలి



దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త

విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించాలని కోర్సు డైరెక్టర్ రెడ్డి ప్రవీణ్కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు నూతనంగా ప్రవేశపెట్టిన తొలిమెట్టు మూడు రోజుల శిక్షణ ముగింపు సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు అభ్యాససామర్థ్యాలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, కైలాసం, శ్రీనివాస్, రాంమోహన్,కర్ణకంటి రాంమూర్తి,ఈదుల వీరస్వామి, పద్మశ్రీ పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త

వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ద్యాగల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వీఆర్ఏల నిరవదిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు బిఎస్పి డివిజన్ అధ్యక్షుడు ద్యాగల శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. వీఆర్ఏలకు కనీస వేతనం అమలు చేసి ఆదుకోవాలన్నారు. అర్హులైన వారందరికి పదోన్నతులు కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన వారసులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. భారీ వర్షాన్ని లెక్క చేయకుండా సమ్మెలో పాల్గొన్నారన్నారు. ఈ సంఘీభావంలో గద్దం సుభద్ర, ఒంటరి రాములు, పర్లపెల్లి రవీందర్, శ్రీనివాస్, రాజు, సారయ్య, సారంగం, సదానందం, మురళి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో అన్నదానం

బచ్చన్నపేట, ఆగస్టు2, ప్రభాతవార్త:

లయన్స్క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట, జనగామ శ్రీసాయి, ఓంసాయి ఆధ్వర్యంలో 320ఎఫ్ మొదటి ఉపజిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వర్రావు పుట్టినరోజు సందర్భంగా స్థానిక బచ్చన్నపేట గ్రామంలో 30మంది రక్తదానం చేయడం జరిగిందని, 258మందికి పైగా అన్నదానం చేయడం జరిగిందని క్లబ్ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా జరిగినకార్యక్రమంలో జిల్లా గవర్నర్ పర్యటాములు మాట్లాడుతూ లయన్స్ సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎన్.వెంకటేశ్వర్లు, జోన్చైర్పర్సన్ రాజేశ్వర్, పూర్వ రీజియన్ చైర్పర్సన్ ఈదులకంటి ప్రతాప్రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ బోడకుంటి మల్లయ్య, మేకల రంగారెడ్డి, వేముల బాలరాజు, కృష్ణమూర్తి, మట్టిశ్రీనివాస్, తాండ్రశంకర్, వెల్దుర్తి శ్రీనివాస్, బేజాడి సిద్దులు, ఫిరోజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ముఖ్యమంత్రి వీఆర్ఏలకు న్యాయం చేయాలి



నెల్లికుదురు,ఆగస్టు 02,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసిఆర్ వీఆర్ఏలను న్యాయం చేయాలని వీఆర్ఏల సంఘం మండల జేఏసీ అధ్యక్షులు మద్దెల బాస్కర్,ఉపాధ్యక్షులు రహిమాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న నిరవదిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గురువారం నిర్వహించిన 9వ రోజు కార్యక్రమంలో వీఆర్ఏల కుటుంబం మొత్తం పిల్లపాపలతో కలిసి నిరవదిక సమ్మెలో పాల్గొన్నామన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా వీఆర్ఏలకు పేస్కేల్ ఇవ్వాలని, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని, 55సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ సహృదయంతో మా డిమాండ్లను ఆమోదించిన న్యాయం చేస్తారని వేయ్యకండ్లతో ఎదిరి చూస్తున్నామన్నారు. కాగ నిరవదిక సమ్మె కార్యక్రమానికి మండల కాంగ్రేస్ నాయకులు, శ్రీరామగిరి ఉప సర్పంచ్ గంజి గోవర్ధన్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం కార్యదర్శి గుంటక వెంకటేశ్వర్లు, కన్వీనర్ ఆరే ఎల్లయ్య, బిర్రు రామచంద్రు, సంద సురేష్, ప్రకాష్, బొడ్డు యాకయ్య, బుచ్చి రాములు, రాజు, నిర్మల, యాకమ్మ, రమతోపాటు పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఘనంగా పింగిలి వెంకయ్య 146వ జయంతి వేడుకలు

నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త



పింగిళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో ఇట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడివిపి జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు పులి రమేష్గౌడ్ మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలు అందించిన మహనీయుడు వీరు రుపొందించిన త్రివర్ణ ప్రతాకాన్ని ప్రతి భారతీయుడు గౌరవించవలసిందే వీరిని ఆదర్శంగా తీసుకొని యువత, యువకులు ఉన్న శిఖరాలను అధిరోహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల నరేష్, మాడుగుల మహేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు గ్రామాన్ని మండలకేంద్రంగా ప్రకటించాలి

పాలకుర్తి, ఆగస్టు2, ప్రభాతవార్త:

పరిపాలన సౌలభ్యంకోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మండలాలతోపాటు చెన్నూరు గ్రామాన్ని మండలకేంద్రంగా ప్రకటించాలని గౌడజనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి యాకయ్య కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చెన్నూరు గ్రామం మండలకేంద్రం ఏర్పాటుకు అన్నిఅర్హతలు ఉన్నాయని, ఆయన అన్నారు. గతంలో అరవైఏళ్ల చెన్నూరు నియోజకవర్గం కేంద్రంగా ఉండేదని, నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా పాలకుర్తికి కేటాయించారని ఆయన అన్నారు. గతంలో నియోజకవర్గ కేంద్రంగా ఉన్నటువంటి చెన్నూరును మండలకేంద్రంగా ప్రకటిస్తే చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన కోరారు.

# మావోయిస్టు చాటు..మాటుపై జల్లెడపడుతున్న పోలీసులు

### ఎప్పుడు ఎక్కడ ఏంజరుగుతుందోనని భయంతో మండలాల్లో గ్రామాలు

కొత్తగూడ ఆగష్టు 02 ప్రభాతవార్త

జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు మావోయిస్టు వారోత్సావాలలో భాగంగా జులై నెలలో అతి భారి వర్షాలు కురియడంతో ఏజెన్సీ జిల్లా సరిహద్దు ప్రాంతాలలో వాగులు,పెద్దపెద్ద ఒర్రెలు దాటకుండా ఉంటారని,ఆకు పచ్చని అడవి ప్రాంతాలలోని చెట్లచాటున మావోయిస్టులు ఎక్కడైన తలదాచుకుటారోనని పోలీసులు జల్లెడపడుతున్నారు. కొత్తగూడ, గంగారం,గూడూరు మండలాల పరిదిలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా పోలీసులు మావోల కదలికలపై గట్టిగా నిఘా పెంచారు.జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు జరిగే మావోయిస్టు వారో త్సవాల నేపథ్యంలోఉనికిని చాటుకునేందకు మావోలగ్రామాలలో వాల్‌పో స్టర్లు,కరపత్రాలు,నల్లబ్యానర్లు వెలవకుండా జాగ్రత్త పడుతూ సమాచారాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు.ఇప్పటికే మావోల టార్గెట్ వ్యక్తులకు,అధికార పార్టీ నేతలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసిందిగా పోలీసులు ఆదేశించినట్లు సమాచారం జిల్లా ఎజెన్సీసరిహద్దు ప్రాంతాల్లో ప్రధానరహదారిపై వెళ్లె వాహనాలను తనిఖీ చేస్తూ అనుమానిత వ్యక్తుల వివరాలు అడిగితెలుసుకొని వదిలేస్తు న్నారు.అటు మావోయిటు వారోత్సవాలు ఇటు భారి కేంద్ర పోలీసు బలగాల కూంబింగులతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఎప్పుడు ఏంజరుగుతుందోని బిక్కు బిక్కుమంటూ భయాందోనళకు గురవుతూ



## పెట్రోల్ బంక్‌లు తనిఖీ చేసిన తహసిల్దార్

గూడూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త

గూడూరు మండల కేంద్రంలోని మూడు ప్రాంతాలలో నిర్వహిస్తున్న పెట్రోల్‌బంక్‌లను తహసిల్దార్ అశోక్‌కుమార్ మంగళవారం తనిఖీ చేసారు. నిబంధనల ప్రకారం పెట్రోల్ బంక్‌లలో అందుబాటులో ఉండాల్సిన సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గూడూరులోని సాయి, హనుమాన్ పెట్రోల్ బంక్‌లతో పాటు పట్టణ సమీపంలోని ఎస్సార్ పెట్రోల్ బంక్‌ను కూడా తనిఖీ చేయడం జరిగిందన్నారు. సాయి పెట్రోల్ బంక్‌లో త్రాగునీటి వసతి లేదని, టాయిలెట్లు సక్రమంగా నిర్వహించడం లేదని తెలపారు. బంక్ ముందు ధరల పట్టికలను ఏర్పాటు చేయడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. టాయిలెట్లు పురుషులకు, మహిళలకు వేరువేరుగా ఏర్పాటు చేయడంతో పాటు మిగితా ఏర్పాట్లన్ని చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. హనుమాన్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ఫ్రీ ఎయిర్ ఫిల్లింగ్ సౌకర్యం పని చేయడం లేదని, తగు సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. ఎస్సార్ పెట్రోల్‌బంక్‌లో టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా లేనట్లు గుర్తించడం జరిగిందన్నారు. పెట్రోల్ బంక్‌ల్లో ఖచ్చితంగా ప్రభుత్వ నిర్థేశిత నిబంధనలు పాటించాలని, సౌకర్యాలు ఏర్పాటు చేయాలని యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తహసిల్దార్ తెలిపారు.



## పాఠశాలకు బెంచీల బహుకరణ

గూడూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త

మండలంలోని బొల్లెపెల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, వ్యాపారవేత్త చల్ల శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో 20 డెస్క్ బెంచీలు బహుకరించారు. వారి తం డ్రి దివంగత చల్ల రాంరెడ్డి జా ్ఞపకార్థం గ్రామాభివృద్ధి కోసం చేస్తున్న పలు కార్యక్రమాలలో భాగంగా పాఠశాలకు బెంచీలు అందజేసారు. ఈ సందర్భంగా మంగళవారం ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.70 వేల విలువ గల ఈ బెంచీలను హెచ్‌ఎం బాలయ్యకు అప్పగించారు. వారు అందించిన సహాయానికి కృతజ్ఞతగా పాఠశాల ఉపాధ్యాయలు, గ్రామస్తులు చల్ల సోదరులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నోడల్ హెచ్‌ఎం చీర భిక్షపతి, సర్పంచ్ సునిత, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎస్‌ఎంసి చైర్మన్ రాధిక, వైస్‌చైర్మన్ రవి పాల్గొన్నారు.



## ఆశ్రమపాఠశాలలు,వసతిగృహాల పట్ల
## అధికారుల నిర్లక్ష్యదోరని మానుకోవాలి : తుడుందెబ్బ

### గిరిజన సంక్షేమ పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని అనువాధించాలి
### విధి నిర్వహణలో పట్టింపులేని పీఈడీ,పీఈటీలు
### బియ్యం నాణ్యత పాటించని సివిల్ సప్లై అధికారులు

కొత్తగూడ ఆగష్టు 2 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సొంత జిల్లాలో ఉండబడిన గిరిజన సంక్షేమ పాఠశాలలు,వసతి గృహాలలో తీవ్రమైన సమస్యలు తలెత్తి ఉన్నాయని ఐనా పాఠశాలల పట్ల పర్యావేక్షణ చేయడంలో సమస్య వస్తే తప్ప జిల్లా ఉన్నత అధికారులతోపాటు కిందిస్థాయి అధికారుల వరకు ఎక్కడ దర్శనం ఇవ్వరని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి అన్నారు.మండల కేంద్రంలోని ఐటీడిఏ అతిధి గృహంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఆలూరి రాజు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆగబోయిన రవి మాట్లాడుతూ విద్యా అభివృద్ధికై జిల్లాలో ప్రవేశ పెట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని,పాఠశాలల్లో వసతి గృహాలలో మౌళిక సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడం సబబు కాదని ఆయా పాఠశాలల్లో పిల్లల క్రమశిక్షణ,దేహదారుఢ్యతకు దోహదపడాల్సిన పీఈడి,పీఈటీ లు వారి విధులను గాలికి వదిలి పిల్లలకు ఏలాంటి ఆటలు నేర్పించడం లేదని భోధన సిబ్బంది సైతం విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ సమయపాలన పాటించడం లేదని ఏ ఒక్క పాఠశాలల్లో సూపర్‌స్టడీస్ నిర్వహించడం లేదని వసతి గృహాలకు సివిల్ సప్లై ద్వారా సరఫరా అవుతున్న బియ్యం పూర్తిగా నాసీరకంగా ప్లాస్టిక్ బియ్యం వస్తున్నాయని ఈ సమస్యలపై ఐటీడీఏ పీఓ,జిల్లా కలెక్టర్ నిరంతరం పర్యావేక్షణ చేయిస్తూ ఆదివాసీ గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విధ్యాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమవేశంలో అల్లెం జంపయ్య,ఈక విజయ్‌క ుమార్,వజ్జ రవి,కుంజ నర్సింగారావు,సిద్దబోయిన సంజీవ్,జీవన్,దారం సమ్మయ్య పాల్గొన్నారు.






## తల్లిపాల ప్రాముఖ్యతపై ర్యాలీ

గూడూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త

తల్లి పాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం గూడూరులో అంగన్‌వాడీ టీచర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగడి సమీపంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండి చేపట్టిన ఈ ర్యాలీ బస్టాండ్ వరకు




కొనసాగించారు. నవజాత శిశువులకు తల్లిపాలు పట్టడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను ప్రజలు తెలుసుకోవాలని, ఈ దిశగా అవగాహన కలిగించే లక్ష్యంతోనే తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారని సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పరిధిలో వారం రోజుల పాటు అవ గాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు, బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు తల్లి పాల ప్రాధాన్యతను వివరించడం జరుగుతుందని తెలిపారు. ర్యాలీ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎస్.జ్యోతి, రాజేశ్వరి, పోషణ్‌అభియాన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చైతన్య, ప్రాజెక్ట్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పురుగులమందు తాగిన యువకుడు మృతి

గూడూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త

మండలంలోని భూపతిపేట గ్రామంలో వారం రోజుల క్రితం పురుగులమందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాంపల్లి రాజశేఖర్ (25) మృతి చెందాడు. ఓ ప్రైవేట్‌స్కూల్ బస్ డ్రైవర్‌గా పని చేస్తున్న రాజశేఖర్ తన ప్రేమ వివాహం విశయంలో తల్లిదండ్రులు నిరాకరించడంతో మనస్తాపానికి గురై గత నెల 28న పురుగులమందు తాగాడని, అదేరోజు అతడిని నర్సంపేటకు ఆ తర్వాత వరంగల్‌కు తరలించి చికిత్స చేయిస్తున్న క్రమంలో సోమవారం రాత్రి మృతి చెందాడని ఎస్ఐ సతీష్ తెలిపారు. మృతుడి తండ్రి పరుశురాములు ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆయుర్వేద ప్రాముఖ్యతపై అవగాహన

గంగారం, ఆగష్టు 2, ప్రభాతవార్త

చరక జయంతి సందర్భంగా గంగారం మండల కేంద్రంలోని ఆయుర్వేద డిస్పెన్సరీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యుడు సూరయ్య ఆయుర్వేద చికిత్స ద్వారా ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. వైద్య శిబిరం నిర్వహించి ఆయుర్వేద మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు వైద్యులు ముఖ్రం, మధు, ఫార్మసిస్టు మోహన్, సూపర్‌వైజర్ సరోజన పాల్గొన్నారు.



# ఓటు హక్కును బాధ్యతతో నమోదు చేయించాలి

## జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య



**ములుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త :**
ఓటు హక్కును సామాజిక బాధ్యతతో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులతో మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం లాంటిదని, దానిని దుర్వినియోగం చేయరాదని అన్నారు. భారత ఎన్నికల కమీషన్ నూతనంగా పంపించిన ఫారం 6, ఫారం 6ఏ, ఫారం 6బి, ఫారం 7, ఫారం 8 లపై ప్రజా ప్రతినిధులకు నూతనంగా ఓటు హక్కును ఏ విధంగా పొందాలనే దానిపై అవగాహన కల్పించాలి. ఫారం 6 ఓటరు నమోదు కోసం, ఫారం 6ఏ విదేశాల నుండి వచ్చిన నూతన ఓటు హక్కు పొందే వారికి, ఫారం 6బి ఆధార్ అనుసంధానం, ఆధార్ కార్డు సంఖ్య సమాచారం, ఫారం 7 ప్రతిపాదిన పేరును చేర్చడం లేదా తొలగించడం, ఫారం 8 ప్రస్తుత ఓటరు జాబితాలో నివాస మార్పు దిద్దుబాటు లేకుండా కొత్త ఎపిక్ జారీ చేయడం కోసం, ఓటరు జాబితాలో సవరణల కోసం, వైకల్యం ఉన్న వ్యక్తిని గుర్తించడం కోసం పై నియమాలను అనుసరిస్తూ భారత ఎన్నికల కమీషన్ గరుడ యాప్ ద్వారా సంబంధిత బిఎల్‌ఓలకు ఆగస్టు 1, 2022 నుండి మార్చి 31, 2023 లోగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ వై.వి గణేష్, డీఆర్వో కూతాటి రమాదేవి, జిల్లా ఎన్నికల కమీషన్ మాస్టర్ ట్రైనర్ విజయ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## బ్లాస్టింగ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్, ఎస్సై

### వార్తా కథనంపై అధికారుల స్పందన

**చిన్నగూడూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:**
గత రెండు రోజుల క్రితం మండలంలోని జయ్యారం గ్రామ శివారు మంగోరిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ మార్గంలో పెద్ద పెద్ద బండరాళ్లకు బాంబులు పెట్టి బ్లాస్టింగ్ చేస్తున్న సంఘటనపై ఆదివారం వార్తా దినపత్రికలో మంగోరిగూడెంలో బాంబుల మోత అనే కథనానికి స్పందించిన మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖాధికారులు సోమవారం సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. అనంతరం మైనింగ్ శాఖాధికారి నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్ భూములు, ప్రభుత్వ భూములలో బండరాళ్లు పగులకొట్టాలంటే ఖచ్చితంగా అనుమతులు తీసుకోవాలని, లేనియెడల శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే తహశీల్ధార్ రామకృష్ణ వరప్రసాద్, ఎస్సై రవికుమార్‌లు సిబ్బందితో కలిసి బాంబు బ్లాస్టింగ్ చేసిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాంబు బ్లాస్టింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



## పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్

**భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త**
ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం పిడుగుపాటు ముందస్తు జాగ్రత్తలపై రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సొసైటి జారీ చేసిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సామ్యూల్, అడిషినల్ ఎస్ఓ అలివేలు, గణాంక అధికారి రత్నమాల, డిప్యూటి ఎస్ఓ మహిన, సీనియర్ అసిస్టెంట్ సుజాత, టిఎస్ డిపిఎస్ టెక్నిషియన్ ఎం కిషన్‌రావు, రాజు, రఘు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలి



### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

**భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త**
భూపాలపల్లి జిల్లాలోని జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 84 కిలో మీటర్ల జాతీయ రహదారి 353 సి పై జరుగుతున్న పనులను సమీక్షించారు. ఇందులో భాగంగా కాళేశ్వరం నుండి మాదాపూర్ వరకు 17 కిలో మీటర్లు రోడ్డు వెడల్పు చేయటం కోసం 163 కోట్లు మంజూరు అయ్యాయని, దీనిలో నాలుగు హెక్టార్ల భూసేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇట్టి పనులకు టెండర్లు పిలవటం జరిగిందని, మహాదేవ్‌పూర్ నుండి భూపాలపల్లి వరకు జరిగన పనులలో ఇటివల కురిసిన భారీ వర్షాల వలన నిలిచిన కాటారం, గారేపల్లి, మేడిపల్లి డ్రైన్స్ కల్వర్టులు త్వరగా పూర్తి చేయాలన్నారు. భూపాలపల్లి పట్టణంలోని బాంబులగడ్డ నుండి చెల్పూర్ వరకు 8 కిలో మీటర్ల రోడ్డుకు 72 కోట్లు మంజూరు అయ్యాయని, డ్రైనేజి పనులు జరుగుతున్నాయని, రోడ్డు పనులు చేపట్టాలన్నారు. చెల్పూర్ నుండి చలివాగు బ్రిడ్జి వరకు 25 కిలో మీటర్లు జాతీయ రహదారి భారీ వర్షాల కారణంగా దెబ్బతిందని, త్వరగా మరమ్మత్తు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ అధికారి కుష్‌వాహ, ఈఈ విద్యాసాగర్, డీఈఈ కృష్ణారెడ్డి, కుమారస్వామి, ఎస్ఈ మోహన్, ఆర్డిఓ శ్రీనివాస్, తహసీల్ధార్ ఇక్బాల్, ఏఈ చేతన్ పాల్గొన్నారు.

## ములుగు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం చేపట్టాలి : ఎమ్మెల్యే సీతక్క

**కొత్తగూడ ఆగస్టు 02 ప్రభాతవార్త**



ములుగు నియోజకవర్గంలో రోడ్లు మరణాలకు తావవుతున్నాయని అట్టి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే దనసరి అనసూయ (సీతక్క) మంగళవారం హైదరా బాద్‌లోని ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీయర్ రవీం దర్‌రావును కలిసి వినతిపత్రాన్ని అంజేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లా డుతూ ములుగు నియోజకవర్గంలోని పాఖాల నుండి కొత్తగూడ మండలం వరకు కొత్తగూడ మండలం నుండి ఓటాయి, జంగాలపల్లి నుండి సర్వాపుర్ వరకు, శ్రీనగర్ నుండి కొడిషలకుంట వరకు, దేవానగర్ నుండి మామిడి మల్లారెడ్డిపల్లి వరకు, ఏటూరినాగారం నుండి బ్రాహ్మణపల్లి వరకు, వెంకటాపూర్ చెల్పూర్ మధ్య నుండి బ్రిడ్జి నిర్మాణం, పసర నుండి భూపా ల్పల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం, తాడ్వాయి మేడారం మధ్య బ్రిడ్జి నిర్మాణం, అబ్బాపూర్ ఉర చేరువు నుండి శ్రీరాముల పల్లి సబ్‌స్టేషన్ వరకు సైడ్ డ్రైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ములుగు నియోజ కవర్గంలో వెనుకబడిన ప్రాంతాలకు రవాణా సౌకర్యం కోసం రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక చొరువచూపి నిధులు మంజూరు చేయాలని లేఖలో పేర్కొన్నారు.

## రామప్పను సందర్శించిన ఐఏఎస్

**వెంకటాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త**



తెలంగాణ సచివాలయం ఐఏఎస్ అధికారి క్రాంతి కుమార్ తన కుటుంబ సభ్యులతో మంగళవారం రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ పూజారులు ఆయనకు సాదర స్వాగతం పలికి వేద మ ంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు జరిపి తీర్ధ ప్రసాదాలు అందించారు. అనంతరం గైడ్ విజయ రామప్ప శిల్ప కళా సంపద, ఆలయ చరిత్రను వివరించారు. ఆయన వెంట ఆర్.ఐ రవీందర్ ఉన్నారు.

## ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్



**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**
ఎస్సై ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ సమావేశ హాలులో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న నిర్వహించబోయే ఎస్సై పోస్టుల నియమకాలకు ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంటు బోర్డు నియమావళి మేరకు పరీక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటెండెంట్‌లకు, పర్యవేక్షణాధికారులకు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి పరీక్షా సమయంలో సిబ్బంది, అభ్యర్ధులు పాటించవలసిన జాగ్రత్తలను తెలియచేశారు. జిల్లాలోనే మొత్తం 3,458 మంది ఎస్సై అభ్యర్ధులు వ్రాతపరీక్షలకు హాజరు కానున్నారని, తొమ్మిది పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ పరీక్షలను ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నాం 1:00 వరకు నిర్వహించడం జరగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ యోగేష్ గౌతమ్, రీజినల్ ఇంచార్జి శ్రీనివాస్, డీఎస్పీలు సదయ్య, రఘు, జనార్ధన్ రెడ్డి, సిఐలు, ఐటి కోర్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## 205 మంది బాల కార్మికులకు విముక్తి

### -వరంగల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి

*వరంగల్ క్రైం, ఆగష్టు 02, ప్రభాతవార్త*



వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా 8వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 205 మంది బాల కార్మికులకు విముక్తి కల్గించినట్లుగా వరంగల్ పోలీస్ కమీషనర్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 8వ విడతలో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరధిలో తొమ్మిది బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. గత నెల జులై 1 నుంచి 31వరకు ఆపరేషన్ ముస్కాన్ బృందాలు జరిపిన తనిఖీల్లో వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మొత్తం 205బాల కార్మికులకు ఇందలో 184 మంది బాలురు కాగా మరో 21 మంది బాలికలున్నారు. సెంట్రల్ జోన్ పరిధిలో 94 మంది, ఈస్ట్ జోన్ పరధిలో 70, వెస్ట్ జోన్ పరిధిలో 41 బాల కార్మికులకు విముక్తి క ల్గించడంతో పాటు మూడు జోన్ల పరిధిలో వివిధ రంగాలకు సంబంధించి వ్యాపారులపై 8 కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా విముక్తి పొందిన బాలబాలికలను వారి వారి తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటు తల్లిదండ్రులకు కౌన్సి లింగ్ ఇవ్వడం జరిగిందని. బాల కార్మికులు ఎక్కడైన పనిచేస్తున్నట్లుగా గుర్తిస్తే పోలీసులకు సమాచారాన్ని అందించాలని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ తెలియజేశారు.